


# వానపాములు

## బమ్మిడి జగదీశ్వర రావు

పొయ్యిలోని జీడికర్రలు మిట్టల్లా పొర్లుతున్నాయి. అవి వులపచ్చిగా వుండడంతో ఎత్తురుకోవడం లేదు, పైగా పొగ ఇల్లంతా కమ్ముకుపోతోంది. ఇంటి చూరుకి మసి సున్నమేస్తున్నట్టు – నల్లగా కాటుక పూసినట్లయి వెదురు దుంగలు, అడ్డు పట్టెలు ఆనవాలు దొరకవు. ఇంటి నలుమూలలా అల్లుకున్న సాలెపట్టులు గోడకు అంటుకు పోయి గబ్బిలాల్లా వున్నాయి.

సాయమ్మ పొయ్యిముందర ముఖం పెట్టి గుండెల్లోంచి మరీ ఊపిరి బిగబట్టి లాగి ఊదుతూంది. అలా వూదడం వల్ల పొయ్యి వెలగలేదు గాని గొంతు ఆర్చుకుపోతూ వుంది. వల్లంతా పట్టిన చెమటను నేత చీర పీల్చుకుంటోంది. అడ్డాల్లోని బిడ్డ ఏడుపు అందుకుంది. అదేమి పట్టించుకోకుండా మళ్ళీ ప్రయత్నించబోయి పొగ నోటిలోకి, ముక్కులోకి చొరబడి పొలమారుతూనే దగ్గువచ్చింది. బిడ్డకు ఊపిరాడడం లేదేమో గుక్కపెట్టేసింది.

".. వోరే పెంటా.. అన్నావోరి పెంటా.. ఎక్కడ దిబ్బయిపోతున్నావురా.." సాయమ్మ కేకతో బోసిగా ఐదేళ్ళ పిల్లాడు పరుగున వచ్చి "ఏమే" అన్నాడు. వాడి వంటినిండా బురదా, బుగ్గీ అంటుకొని వుంది. ఆట మధ్యలో వచ్చేసాడేమో!

"... ఇదరీడ్ని తీసికెళ్ళి ఆడించుమీ..." సాయమ్మ బిడ్డని అందించింది.

"అమ్మా.." ఏదో అనబోయాడు పెంటడు పిల్లనందుకుంటూ.

"ముందవతలికి ఒట్టికెళ్ళురా గు ళామా... ఇలాగ సాదిస్తన్నారేమి.." తల్లి సాయమ్మ మాటతో కిక్కురుమనకుండా పెంటడు తన కడుపుమీద చెల్లిని పెట్టుకొని ఈడ్చుకు పోబోయాడు. ఇంతలో ద్వారం తగిలి దబ్బున పడిపోయాడు వెనెక్కి. పెంటడి తలయితే చిదిగి బొడిపి కట్టింది. అయినా కిక్కురుమనలేదు. 'అమ్మికి తగల్లేదు కదా' అనుకున్నాడు. ఆ పిల్లవాడి మీద పడడంతో దానికి దెబ్బ తగల్లేదు కాని ఏడుపు మరింత ఎక్కువ చేసింది.

అమ్మ వచ్చి తన వీపు ఎక్కడ చీరేస్తోందోనని భయంతో లేచి మళ్ళీ గబగబా చెల్లిని కడుపుమీద పెట్టుకొని లాక్కుపోయాడు. ఆ పిల్ల మాత్రం ఈండ్రబడుతోంది.

"తిన్నిదంతా ఏ ఏట్ల కలిపేస్తన్నాడో.. ఈడి బుర్ర పడిపోనూ..." తనే కన్నా, వయసయినా ఆలోచించకుండా తన సొదతో తిట్టింది సాయమ్మ.

తల్లి మాటలు వినిపించుకోకుండా వీధిలోకి వెళ్ళిపోయాడు పెంటడు.

ఎన్నేళ్ళ ఓపికో కాని పొయ్యి ఎత్తిరించే ప్రయత్నమే చేస్తోంది సాయమ్మ. పక్కనే కిరసనూనె బుడ్డీ. దాన్ని అందుకొని పొయ్యిలో కొంత పోసి అగ్గిపుల్ల గీయాలనుకుంది. కాని ప్రాణమొప్పలేదు. "ఆ సమురుంటె రాత్రల్లా కాకపోయినా.. సిన్నపిల్ల తొంగున్నదాక పనికొస్తాది. లేపోతే నానా అల్లరి సేసేదా...?" అనుకుంటూ ఆ ప్రయత్నం విరమించుకుంది.

సాయమ్మ పొయ్యిలోని కర్రలు కిందా మీదా వేసి తిరగేస్తూ వూదుతుంటే కర్ర తగిలి బుడ్డీ తిరగబడి

కిరసనూనె పొయ్యిలోకి జారుకుంది. "ఓలమ్మో.. తిరగబడిపోనాది బుడ్డీడు సమురు..." నొచ్చుకుంది. ఇంతలో పొయ్యిలోని పొగ రైలుపొగలా గుప్పమంది. అప్పుడు పాయమ్మ అగ్గిపుల్ల తీసి అంటించింది. పొయ్యి ఎత్తురుకొని ధనధనమని కాలింది. కర్రలు అంటుకున్నాయి. పిడక రెండు ముక్కలు చేసి పొయ్యిలోకి దోపింది. మంట కొంచెం నిలిచి కాలుతోంది.

"నాయమ్మ.. అలాక్కాలే.." పాయమ్మ స్వగతంగా పైకే అనుకుంది. పొయ్యిమీద పెద్ద గూనలో ధాన్యం వుడుకుతున్న చప్పుడు 'ఝూ'మని వినిపిస్తోంది. గూన మీది సిమెంటు రేకు సరిచేసింది.

పాయమ్మ గుండెలు తడిచిపోతున్నాయి. రవిక లేని కోకలో పాలు ఇంకిపోతున్నాయి. రొమ్ములు రెండూ సలుపు పెదుతున్నాయి. పిల్లది పాలు కుడిచి మధ్యలో పొగతో వూపిరాడక ఏడుపెత్తుకొని తాగ లేదు. అందువల్ల పాలు సలుపు పెదుతున్నాయి. తన రెండు అరచేతుల్తో గుండెల్నిరుద్దుకొంది. వీధిలోకి వెళ్ళి పిల్లని తీసుకొని పాలివ్వాలనుకుంది.

అప్పడే పాయమ్మ మొగుడు ఎరకడు వచ్చాడు. వస్తూనే "..ఎండ పోతుంది బేగిలేయే.. పని తెమిల్చినావా... పది గంటలు దాకా పొయ్యిమీదే కుండలుంటె పనెప్పుడవుతాది?" అన్నాడు.

"నాకు నాలుగు చేతులు ల్లేవు... ఎగిరిపోడాకి రెక్కల్లేవు... అవును గాని ఆ షావుకారిబాబు, ఆ ఏకాశి రైతు ఏవన్నారు....?" ప్రశ్నించింది పాయమ్మ.

"ఏమంతారు... ఈసారుకి ఇచ్చినాం గానీ, ఇక మండి అరువు లివ్వమన్నారు. డబ్బిచ్చే తీసికెళ్ళమన్నారు..." చెప్పాడు ఎరకడు.

"ఏని ఇన్నాల్లూ ఆల్ల దాన్నేం ఆలకి తీర్పనేదా? తీర్చకపోయినట్టు అవేం మాటలు. ఆల దాన్నేలు తెచ్చి మన గాదిల్లంట పోసుకొని తినీదాకా..? రేపు మిల్లాడించి సపిలీ అయ్యాక ఇచ్చీమేటి? అలా అడగలేక పోనావా..." పాయమ్మ మాటలో రోషముంది.

"నానామాటే అన్నాన్లేయే... డబ్బులిస్తామన్నోడికి మాసీసి నీకు అరువు లివ్వాలేట్రా.. ఆ మర్యాదేదో నువ్వే వుంచుకో.. నువ్వు దాన్నిం ఒట్టుకెల్లు అన్నారు. నానియేటి మాట్లడుతావే.." ఎరకడు విషయం చెప్పేసరికి పాయమ్మ నోరూ మూతపడిపోయింది.

# మదర్ థెరిస్సా

1969 జులై 20న ప్రప్రథమంగా మానవుడు చంద్ర మండలం మీద పాదం మోపాడు. ఆ అద్భుతం ప్రపంచ ప్రజలందర్నీ ఎంతో సంభ్రమాశ్చర్యంలో ముంచెత్తింది. కలకత్తాలోని మదర్ థెరిస్సా అనాథ శరణాలయంలో సైతం అది సంచలనాన్ని సృష్టించింది.

అక్కడ పనిచేవిస్తున్న ఒకామె మదర్ థెరిస్సాను "మీరెప్పుడైనా చంద్రమండలం మీదకు పోగలరా మదర్?" అని అడిగింది.

"అక్కడ చంద్ర మండలంలో కూడా నిరుపేదలు, దిక్కులేని అనాథలు వున్నట్లయితే నేను మిమ్మల్ని తీసుకుని వారి సేవలకై అక్కడికి తప్పకుండా వెళ్తాను" అన్నది మదర్ థెరిస్సా.

— హిమజారమణ

మూత పెట్టిన మూత రేకు గూన మీద నుండి ఆవిరికి జారిపడింది. "ఆయ వస్తంది నూడిమీ..." పేరుకోబోయిన నిశ్శబ్దాన్ని చీల్చాడు ఎరకడు. పాయమ్మ కొంగు నడుముకు చుట్టి గూనకు చెవ్వు నించి "వుడికి పోనాది.." అంది.

ఇద్దరూ కలసి గూనను దించి వుడికిన ధాన్యాన్ని నేలపైకి వంపారు. ఆవిరి ఆకాశంలా లేచి, వాళ్ళ ముఖాలమీదకు కొట్టింది. నీటి ఆవిరి వాళ్ళిద్దరి ముఖాలమీద బొట్లు బొట్లుగా తేలింది.

"అన్ని కుండలూ దించేసి నట్టేనా..." ఎరకడు అడిగితే అయిపోయినట్టు తలాడించింది పాయమ్మ.

"... అయితే మంట పోతంది పొయ్యార్పీ..." మళ్ళీ అన్నాడు ఎరకడు.

"వంటో...? ఈ కుండలు దిగతోటికి ఇయాలయింది... పిల్లలకి తొరిపినన్నం రాత్రిదుంటె అదే ఒకరవ్వెట్టినాను... మద్దేనంకి మళ్ళా భోజనాలూ...?" అంటూ పాయమ్మ పొయ్యిమీదికి ఎసరెక్కించి బియ్యం కడిగి పోసింది.

".. ఈ నెల ఆ కొండ్రోడాలికి ఏపగించమని సెప్పినాను.. పోతు నాల్తూములు తీసుకుంటె ఓ రెండోరాలు గండు గడుస్తాది.." ఆలోచనగా చెప్పింది పాయమ్మ. ఆ ఆలోచనల్లో పడి బిడ్డకు పాలివ్వడమే మర్చిపోయింది. బ్రతుకు భారంలోపడిన ఆమెకిప్పుడు రొమ్ములు సలుపెట్టడం మానేసాయి. గుండె అలజడితో గోలపోడుస్తోంది.

ఎరకడు అదే ఆలోచనలో పడ్డాడు.

ఎర్రటి మంటలకు ఎసరు మరుగుతున్నట్టు – వాళ్ళ కష్టాలకి గుండెలు మరిగి మరిగి పోతూనే వున్నాయి.

ఎరకడు ఇద్దదుకున్న నలుగురు కొడుకుల్లో ఒకడు. ఇద్దదు తాను వెళ్ళిపోతూ తన పేరున వదిలిపోయిన రెండున్నర ఎకరాల భూమికి తల్లి జబ్బుతో అర ఎకరా హారతైపోగా మిగిలిన రెండెకరాలకి నాలుగోవంతు అరెకెరా వచ్చింది. తన తండ్రి మిగిల్చిన తాత ముత్తాతల ఆస్తి... తరతరాలుగా వస్తున్న ఆస్తి... అరెకరా నిలుపుకోవాలనే ఎరకడూ ప్రయత్నించాడు. కాని అదీ కుదరలేదు. సగం ఆకలయినా తీర్చలేని అరెకరా కోసం ఎద్దులూ పోతు లూ... బండీ బక్క... నాగలి నక్కూ– అని అమర్చుకోవడం ఆకాశమంత ఎత్తయి పోయింది. అందుకోలేక పోయాడు. అలా అని అంబారము (కౌలు)కి ఇచ్చెయ్య లేకపోయాడు.

అందుకే అరెకరా అమ్మేసి వ్యాపారం చేయాలనుకున్నాడు. అది ఎరకడికి వచ్చిన ఆలోచనా కాదు. మేనమామ తన కూతురుని ఇచ్చాడు కాబట్టి తన బాగు కోసం చెపితే అమలు చేసాడు.

ఆ వ్యాపారమే... ధాన్యం కొని బాగుచేసి, వుడకబెట్టి.. ఎండబెట్టి మిల్లాడించి బియ్యం చేసి అమ్మడం...

అదే జీవన భృతయ్యింది.

బియ్యం పొంగు పొయ్యిలో పడిపొయ్యి ఆరిపోవడం 'ఛుయ్...' మన్న చప్పుడుతో ఇద్దరూ ఈ లోకంలోకి వచ్చారు.

పాయమ్మ మళ్ళీ పొయ్యి వెలగబెట్టి అన్నం వండింది. "కూరేటి లేదు..." పాయమ్మే అంది.

"ఇయ్యాలయిపోయింది... ఇంకేమి కూరొండుతావు గాని... వుల్లిపాయో, వడిమో నంజుకుంతె ఈ పూటకు గడిసిపోద్ది..." ఎరకడి మాటతో పొయ్యి ఆర్పేసింది పాయమ్మ.


పెంటడు ఒక్కడూ ఇంట్లో కొచ్చి ".. అమ్మీ రాడం లే..." అన్నాడు.

పాయమ్మ లేచి "ఎక్కడుందిరో!" అంటూ వీధిలోకి వెళ్ళి మట్టిలో పొర్లుతున్న పిల్లని ఎత్తుకువచ్చింది. పిల్లది తన కళ్ళలోకి చూసేసరికి – కరిగిపోయి "నాయమ్మే.. ఏది ఏది, పాలు తాగీ..." అంటూ రొమ్ముని పసి పెదాలకు అందించి "బుచ్చి ముండది... ఆల పందుది..." ముద్దులాడింది.

"అమ్మా.. ఆకలే.." పెంటడి మాట పట్టించుకోలేదు ఎవ్వరూ.

"ఆకలేస్తందంటే.. ఓరయ్యా..." తండ్రి పంచి పట్టుకు లాగాడు పెంటడు.

"వుండ్రా.. వుడూకయుంది..." అంటూ ఎరకడు అన్నం వార్చు ఎత్తి చల్లార్చుతుంటే.. "వుఫూ... ఫూ..." అంటూ గాలితో వుమ్మిని వదిలి చల్లార్చే ప్రయత్నం చేసాడు పెంటడు.



సాయమ్మ పాలు పెట్టేసాక, రెండు కంచాల్లో అన్నం వడ్డించింది. ఒక కంచం ఎరకడి ముందుకు తోసింది. మరో కంచం పెంటడి ముందు కలిపిమరీ పెట్టింది.

"అయ్యతో తింటానే..." అన్నాడు పెంటడు.

".. అవతల బోల్డంత పనుంది... మవ్వు రేపియ్యాల దాక తింటే పనులు తొంగుంటాయి... అందుకే నీకా కంచంల ఏసినాను తిను... అల్లర పెట్టకు... వడిము ఇంద..." అంటూ సాయమ్మ వడిం అందించింది కొడిక్కి.

పెంటడు వడిం అందుకొని మారు మాటాడకుండా తనకు వేసిన కంచంలోనే తింటూ – సంవత్సరము అయినా నిండని చెల్లికి తినిపిస్తుంటే, బోసి నోరుతో ఆ పిల్ల ఒక్కో మెతుకూ కల్లు మూసుకు చప్పరిస్తోంది. వాడి మట్టి చేతుల కున్న మురికి అన్నంలో కలిసి చేతులు తెల్లబదు తున్నాయి. వాడు రెండు చేతులూ పెట్టి అన్నం పిసకడం ప్రారంభించాడు.

ఎరకడు గెంజి ఎత్తిబెట్టుకొని తాగి, చేతులు తడి ఆరక ముందే గంపలోకి ధాన్యం ఎత్తి తీసుకువెళ్ళాడు.

ఈలోగా సాయమ్మ వీధంతా నడుం పడిపోయేలా, చీపురు అరిగి పోయేలా తుడిచింది. తుడిచిన వీధంతా చివరిదాక ధాన్యం తెచ్చి పోసాడు ఎరకడు.

అప్పడే వచ్చాడు అసిరిగాడు.

"ఒరే.. అసిరీ నాలుగు తట్టలు తెచ్చిపొయ్యరా... ఎందంట తిరగతన్నావురా.." కొడుకుని చూడడంతోనే అడిగాడు ఎరకడు.

తండ్రిమాట పట్టించుకోకుండా "అమ్మా.. రాయే తిండెట్టు.." అన్నాడు అసిరిగాడు.

"ఇటు పిలిస్తే.. అటు పలకతన్నావు... నీకేం పోత్రమా.. తిరిగేసొచ్చినావు పని సేస్తే తప్పా..." ఎరకడిమాట అసిరిగాడి చెవులకు అనలెక్కలేదు.

"అమ్మా..." అసిరిగాడి కేక గర్జనలా వుంది.


సాయమ్మ ఇంట్లోకి వెళ్ళబోయింది. ఎరకడు భార్యను ఆవుచేసి ".. నీవుండే రెండు తట్లు మోస్తేనే తిండెట్టు.. విన్నే.." అన్న మాటలకు సాయమ్మ వెనక్కి తగ్గింది.

"నా నొడ్డించుకోలేనేటి..." ఇంట్లోకి చొరబడబోయాడు అసిరిగాడు.

అంతే... ఎరకడు అసిరిగాడి జుట్టు వంచి దబా దబా వెన్నుల్లో నాలుగు గుద్దులేసాడు. సాయమ్మ వారించబోయింది. "నువ్వేటి? ఆదు బొత్తిగా పద్దుకుమాలినోడయిపోతుంటే..." ఎరకడి కోపం ఎరుపెక్కింది.

అసిరిగాడు ఏడుస్తూ కూలబడి పోయాడు. వాడి వెన్నుమీద అరచేతి వేళ్ళు అచ్చుపడ్డాయి. అసిరిగాడికి పన్నెండూ – పదికి మధ్యలో వయసు వుండొచ్చు.. పనీ పాట ఇష్టం వుండదు... ఆటలాడుకోవడం... ధనవంతుల పిల్లల్లా కాలేకపోయానే' అని బాధపడి పోవడం వాడి తీరు.

వీధిలో చప్పడికి పెంటడు కంచం పట్టుకొని మరీ..




ఎంగిలి దులుపుకోకుండా వచ్చి చూసాడు. విషయము అర్థమైనట్లుంది వాడి బుర్రకి. తన చేతిలోని కంచాన్ని అసిరిగాడి ముందుకు తోసి తాను చిన్న తపేలాతో ధాన్యం మొయ్యడం ప్రారంభించాడు.

"అర్ర.. గుంటా.. నోరన్నా కడుక్కోవేటిరా.." వీధిలో ఓయమ్మ కేక వాడి పనికి ఆటంకం కాలేదు.

పెంటడు రెండు తపాలాలు పోసాడో లేదో – మూడోసారి పామంచం దిగుతుండగా, తూలి పడి అవుకోలేక పోయాడు. అంతే.. ధాన్యమంతా గుమ్మం నిండా కల్లావులా పరచుకున్నాయి.


"గులాము.. ఒక పనికి రెండు పనులు.." సాయమ్మ మాట వినిపించడమే చాలు తపేలా అన్నీ వదిలేసి కాలు సత్తువ కొద్ది పరిగెత్తాడు పెంటడు.

అది చూసిన సాయమ్మకు కోపం పోయి నవ్వొచ్చింది... "జాకర్తరా పడిపోతావ్.." హెచ్చరించింది.

వీధిలోని ధాన్యపు చిన్న చిన్న పోగులన్నీ కాలితో నెరిమింది సాయమ్మ. ఎరకడూ సాయపడ్డాడు.

"ఎండ బాగా ఎక్కుతంది.. నీవు కంత తినేసి పొర్రాయే..." ఎరకడు సాయమ్మని కేకేసాడు.

సాయమ్మ పెంటడు పారబోసిన ధాన్యపు గింజలు ఒక్కొక్కటీ ఏరి తెచ్చి, చేటలో వేసి ఎరకడికి అందించి ఇంట్లోకి వెళ్ళింది. ఏడుస్తున్న పిల్లని ఉయాట్లో వేసి జోకొట్టి నిదురపుచ్చింది. కంచం ముందు కూర్చొనే



సరికి పెద్ద పిల్లలిద్దరూ వస్తే వాళ్ళకు వడ్డించింది. వాళ్ళు తిని వెళ్ళాక కుండలో మిగిలిన గుప్పెడు మెతుకులు వడ్డించుకొని ఆత్రంగా తినబోయి అరుగువేపు చూసింది.

అసిరిగాడు చూస్తున్నాడు...

"రారయ్యా.. తినురా.." అంటూ చెయ్యి పట్టుకు ఇంట్లోకి తీసుకువచ్చి కంచం ముందు పెట్టింది.

"ఏనికా తిరుగులు.. మీ అయ్య సెప్పినట్టు ఇంటే కాదా.. నేనేమన్నానంటే మారటితల్లి అదర్రా.. అంటారు గానీ..." సాయమ్మ అనేసి వీధిలోకి వచ్చింది. ఆకలిగా వుంటే వార్చిన గెంజిలో వుప్పు కలుపుకొని కడుపు నింపుకుంది.

కోమిటోల సిగిడీ మీద కూర్చొని ఎరకడు వచ్చీ పోయినోళ్ళతో ఏదో మాట్లాడుతూ కర్ర పట్టుకొని ధాన్యం కాపు కాస్తున్నాడు.

సాయమ్మ మళ్ళీ ధాన్యం నెరుపుతూనే ఓ గింజ చిదిపి నోట్లో వేసుకొని పదును చూసింది.

"ఇంకంత సేపుండాల" అనుకుంది.

సూర్యుడు గొడేవోళ్ళు (నెయ్యిలు వేసేవారు) పొయ్యిలాగ సెగలు కుక్కుతుంటే నేలంతా పెనంలా కాలిపోతోంది.

సాయమ్మ కాళ్ళు మాడిపోతున్నాయి. వంగి ధాన్యం నెరుపుతుంటే వీపు కాలిపోతోంది. 'అబ్బొ ఏమెండమ్మ' స్వగతంగా అనుకుంది.

ఇంతలో ఓ పిల్లాడు చక్రం తిప్పుకుంటూ ధాన్యం లెల్లి తుళ్ళించుకుంటూ వెళ్ళిపోయే సరికి సాయమ్మకి వల్లు మండింది. పైకే తిట్టింది.

"ఊరుకోవా... చిన్న పిల్లలు..." పొరుగింటమ్మ చూస్తూ అంది.

"పిల్లముద్దని బాగ్యం ముద్దా...? ఏటా ఆగడాలు.. నా నడుం ఏరలేక, సెయ్యలేక నారయిపోతుంటే..." సాయమ్మ మాటలు పూర్తిగాకుండానే అవతలావిడ మూతి మూడు వంకర్లు తిప్పి వెళ్ళిపోయింది.

అప్పడు ఎదురింటి పోలిగాడు పెద్ద గొంతుతో... "రోజూ ఈదిల దాన్నేలు ఎండేసి ఈది కళ్ళం సేస్తన్నారు.. సెస్.. ఈదిలెవుడుండక్కర్లేదా..." అనుకుంటూ వెళ్ళిపోయాడు.

సాయమ్మ గొంతు ఎత్తేదే కాని ఎరకడిని చూసి ఆగిపోయింది.

"దాన్నిం దగ్గరకు కూడెట్టు... మరొక్క పాలువు తగిలితే సరి, ఈలోగ అడ్డగ పట్టేమీ.. రాలుంతయి..." ఎరకడి మాటతో ధాన్యం దగ్గరవేసి పరిచింది. ఎరకడు చేట, జల్లెడ అందించాడు.

పాయమ్మ ఎండలో కూర్చొని మునుగు కప్పకొని, కొంగు దోపుకొని ధాన్యం జల్లించడం మొదలు పెట్టింది.

ఎండకీ, ధాన్యం పొకరకీ (దుమ్ముా, ధూలికి) దగ్గుతూనే పని చేస్తోంది పాయమ్మ. చెమట ధారలా ఆమె వంటంట కారుతోంది.

ఎరకడు ఎండకు తట్టుకోలేక అరుగెక్కాడు.

"ఈ సుబద్ర గుంట ఊరెళ్ళి ఇంకా రాలేదు గావాల... అడ్డడో.. తప్పిడో ఇస్తామని ఆ సూరీడప్పని పిలిచినా బావున్ను... కాని పాయమ్మ ఒప్పకుంటుందో... లేదో.. ఇన్నేటూ ఒక్కర్తి సెయ్య లేదు... సేస్తే ఇనదు... తవ్వడూ... తవ్వడూ లెక్కన మిగలేసినా తూమడూ.. దామడూ మనకే దక్కుతాయంతాది కదా..." తనలో తనే అనుకు న్నాడు ఎరకడు.

మళ్ళీ పెంటడు వచ్చి చేటలో ధాన్యం పోసి చెరగటానికి ప్రయత్నిస్తుంటే ధాన్యమన్నీ తుళ్ళిపోతు న్నాయి. పచ్చిగా ఉడికిన ధాన్యం ఎరువు గోధుమ రంగు నుండి ఎండకు ఎండి – బూడిద రంగులోకి మారడం వాడి దృష్టిలో పడింది. వల్లగా మారి చెమట పట్టేస్తూ వున్నాడు పెంటడు.

"ఏడ పట్టుమందురా పెంటా, ఎండలొద్దంటే ఇనక కాకిలా గయిపోతున్నావు" పాయమ్మ మాటకే కాదు, ఎరకడి కేకకూ వాడికి లచ్చిం లేదు.

"కాకిలా..."

"కాకిలాగేటి... మసిబొగ్గులాగయిపోతున్నారు ఇల్లంతా.. ఎండ్లోటి పని.. ప్చ్..." అనుకుంటూ పాయమ్మ వేపు చూసాడు ఎరకడు.

పాయమ్మ స్థానంలో సత్తెమ్మ కనిపించింది ఎరకడికి.

ఎరకడు కళ్ళు నులుముకున్నాడు.

కళ్ళు కరకరలాడాయి. కన్నీళ్ళు బొట్లు బొట్లుగా రాలాయి. కళ్ళు కరాళ్ మంటుంటే గుండె వెనుక దాగిన కఠోర నిజం కళ్ళ ముందు మళ్ళీ మెదిలింది.

వ్యాపారం చేయమన్న మేనమామ కూతురే సత్తెమ్మ!

సత్తెమ్మ ఎరకడి మొదటి పెళ్ళాం. సత్తెమ్మ తెల్లగా వజ్రంలా మెరిసిపోయేది. అది చూసి ఎరకడూ మురిసిపోయాడు.

సత్తెమ్మ ఒక్కర్తి ఇద్దరు మగోళ్ళ పని చేసేసేది. అలాంటి నక్కు ముక్కలాంటి మనిషి నజ్జు – నజ్జయి ఏల బడిపోనదాఖరికి, సత్తెమ్మ మొదట్లో మామూలుగా దగ్గేది. ధాన్యం పనివల్ల గదా.. అను కున్నారు. ఈ పనికి ఆ దగ్గు మరీ ఎక్కువయింది. డాక్టర్ని చూపిస్తే అదేమి.. క్షయరోగమన్నారు. ఇప్పుడు మందులున్నాయి పరవాలేదు– అన్నారు. మందులు రాసిచ్చేరు. టానిక్‌లు రాసిచ్చేరు. రోజూ వాడమని చెప్పారు. 'బతకడమే ఇరుకయిపోయి – కటీమిట్ అవుతుంటే... ఇందలొకటా' అని ఒక నెలకి తెచ్చిన మందులు ఆరు మాసాల దాక ఆపలేదు వున్నా యనీదీ. ఎంతో బలవంతం చేస్తే ఆ పూటకే. ఎన్ని పూటలని ఎరకడు చెపుతాడు? అయినప్పటికీ ఎరకటి మాట కానిచ్చేది కాదు. 'ఇంటి కష్టమంతా సగం నాకిందే పెట్టేస్తే మనకి పుట్టిన నలుగురు పిల్లలూ రేపు ఏమవుతారనీది. దగ్గు తెరలు తెరలుగా వచ్చి బిల్లలు బిల్లలుగా రక్తం పడినప్పడికి కూడా ఎవ్వరికీ చెప్పలేదు. అలా అని పని వద్దన్నా మానీది కాదు.. దాంతో రోగం ఎక్కువయింది. సత్తెమ్మ దక్కకుండా పోయింది.

'భగవంతుడు తీసుకెళ్ళి పోయాడు' అని ఎరకడు సరిపెట్టుకోలేక పోయాడు. తన దౌర్భాగ్యమయిన జీవితమే ఆమెను చుట్టుకొని కాటేసిందని నమ్ముతాడు.

సత్తెమ్మ పోయాక ఆ వ్యాపారం మానేద్దామను కున్నాడు. అయినోళ్ళు... తెలిసిన వాళ్ళూ అందరూ ఎరకడికి నచ్చజెప్పారు. 'ఇల్లు కాలిపోయిందని ఊరే వదిలేస్తామా?' అన్నారు. 'బగవంతుడి రాత' అన్నారు. తలరాతన్నారు. ఏది ఏమన్నా సరే, నలుగురు పిల్లలతో నట్టేట్లో నావలాగ వుండి పోయిన ఎరకడికి తోడు తప్పనిసరిగా వుండాలన్నారు. పాయమ్మ అప్పుడు ఎరకడితో కాపురానికొచ్చింది. పాయమ్మ ఇద్దరు పిల్లలని కనింది. ఒక కొడుకూ, ఒక కూతురు. మొత్తం ఎరకడికి ఆరుగురు సంతానం అయ్యారు. 'పంచ



పాండవుల తోడ ఒక్క చెల్లెలు' మురిసిపోతుంది పాయమ్మ. సర్దుకు రాగలిగే పాయమ్మ తోడు దొరికినందుకు ఎరకడూ మనిషి కాగలిగేడు.

తరువాత ఎరకడే పిల్లల ఆపరేషను చేయించుకున్నాడు. కుట్లు ఆరక ముందే కుడితిలో పడ్డ ఎలకలా పనులూ పాటలూ చెయ్యక తప్పింది కాదు.. అందుకే ఎప్పుడూ ఆరోగ్యంగా వుండలేదు. పైగా కుట్లు ఆరక వుండయిపోయింది. సగం వాడిన మందులతో తగ్గిందనుకున్నా 'వులపచ్చిగా వుంద'ని తనలో తనే స్థిమిత పడతాడు.

ఎరకడి పెద్దకొడుక్కి, పద్దెనిమిదేళ్ళు రాకుండానే లారీకి క్లీనరయ్యాడు. రెండో కొడుకు అదే లారీ మీద వెళ్ళి రాళ్ళు కొడతాడు. వాడికి పదిహేనేళ్ళు. మూడోవాడు తండ్రి పనిలోకెళ్ళమన్నాడని చదివించలేదని అలిగి ఇల్లు వదిలి పోయాడు. నాలుగోవాడే అసిరిగాడు. మూడోవాడూ దక్కకుండా పోయాడని అసిరిగాడ్ని చదువుకోమంటే రెండు మైళ్ళు నడిచి, ఏరుదాటి పొన్నూరు బడికి వెళ్తాననే వెళ్ళేవాడు. ఏకోపాధ్యాయ పాఠశాలది. ఉంటుందనీ, వూడుతుందని వూగిసలాడే బడికి మేష్టారు వస్తే బడి వుండేది. రాకపోతే సెలవు. ఏరు పొంగితే సెలవు. వర్షమొస్తే సెలవు. ఆ వూరి పెళ్ళిళ్ళకి, చావులకి, సవర్తలకి భోజనాలు బడిలోనే కాబట్టి మేళం వాగితే సెలవు. దాంతో తిరగడం తప్పించి అక్షరాలు వొరిగేవి కావు. చదువు తప్ప తోటి పిల్లలతో గూడి తిరగడం... కలవారి లాగే తనూ వుండాలనుకోవడం అసిరిగాడికి అలవాటయింది. దాంతో తిరుగుళ్ళు... సినిమాలని చూస్తాడు... ఇంటి పట్టు నుండడు. అసిరిగాడి నుండి ఎరకడికి బాధ. 'చదవు గిదువూ మాని ఇంట్లో సాయపడు.. పనిసేస్కో' తేల్చేసాడు ఎరకడు.

పెంటడు వాడి చెల్లెలూ చిన్నోళ్ళింకా.

"... అయ్యా ... అయ్యా..." తట్టి మరీ పిలిచాడు పెంటడు.

"ఏవిరా..." అడిగాడు ఎరకడు.

"లాల.. లాల..." నోరు చూపించేడు పెంటడు.

ఎరకడు చెంబుతో నీళ్ళు పట్టుకువచ్చి కొంచెం వాడికి తాగబెట్టి మిగతావి పాయమ్మ కందించాడు.

## పద్యం

ప్రముఖ కవి థామస్ గ్రే ఎంతో కష్టపడి ఒక పద్యాన్ని వ్రాశాడు. చదివి చూసుకున్నాడు. అదాయనకు నచ్చలేదు. దాన్నాయన తిరిగి వ్రాశాడు. మరొకసారి వ్రాశాడు. అలా 75 సార్లు వ్రాశారు. అప్పుడు గానీ ఆ పద్యం ఆయన ఆమోద ముద్ర పొందలేదు. ఎంతో పేరు ప్రఖ్యాతులు గ్రేకు తెచ్చిపెట్టిన ఆ రచన ఇప్పటికీ బ్రిటిష్ మ్యూజియంలో వుంది.

టి.పద్మా కేశవమూర్తి

**పాయమ్మ నీళ్ళు తాగుతుంటే ఎరకడు జల్లెడ** అందుకున్నాడు. వద్దని వారించిన పాయమ్మ మాట నెగ్గలేదు.

"నీవు కంతుసేపు కూకో..." అంటూ ఎరకడే జల్లించాడు.

పాయమ్మ అడ్డగ పట్టింది.

పొద్దుగూకే వేళకి ధాన్యం బాగు చేయడం పూర్తయింది.

ఇద్దరూ కలిసి పెంటడ్ని ఇంటిదగ్గర కాపలాపెట్టి, ఉయ్యాలలోని పిల్లని దించి ఆడించమని ఒప్పజెప్పి, మిల్లుకు ధాన్యం మోయడం మొదలు పెట్టారు. వీధిలో మూటలు నెత్తిన ఎత్తడానికి, మిల్లు దగ్గర దించడానికి చాలా కష్టమైపోయింది. ఒక్కరోజైతే ఎవరైనా సాయం చేస్తారు. రోజూ అంటె ఎవరు మాత్రం సాయపడతారు. పోని మూట నెమ్మదిగా దించుదామన్నా – మూట జారి గోనె చిరిగిపోతే అయిదు రూపాయల నష్టం... ఇన్ని దిగుళ్ళూ – భయాల్తో ఎరకడు నెత్తిన మూట ఎత్తి ఆమె మరో చెయ్యి సాయంతో భుజంమీద తనోమూట పెట్టుకున్నాడు.

'ఒకస్టడు బస్తాడు ధాన్యమేటి..? బస్తాడు బియ్యమే ఒక్కడూ భుజాన నిసురుకొని పోయేవాడు..." తలుపుకు వచ్చిన పాయమ్మ నడుస్తూనే నిట్టూర్చింది. ఇంతలో ఆమె తల మీద సుమ్మగుడ్డ జీరి పోయి మెడ నరాలు జివ్వుమన్నాయి. తాడవ మండుతోంది. అయినా ప్రాణం పోరాడుతోంది. మధ్యలో దించితే ఎత్తేవారుండరు. అందుకే మిల్లు వరకూ భారంగా అడుగులేసి మూట పడేసింది. గోని సంచి చిరిగిపోవడంతో ఇందాకటి కంటె బాధ ఎక్కువయింది. శరీరంలో బాధకంటె మనసులో బాధ తట్టుకోలేనిది.

"వీధిలో దీపాలు వెలిగాయిరా ఎరకా, నువ్వింకా మోస్తనే వుంటె మిల్లు మూసేసి పోతాను మీ..." మిల్లు యజమాని తవిట్నాయుడు అన్నాడు దర్పంగా.

"... అదేటి బాబూ.. ఒక్క గడియాగితే, రెండు దపాలు మీమిద్దరం తిరిగితే సరి.. ఓపిక పట్టండి..." వత్తి పుణ్యానికి ఆడినట్టు ఎరకడు బ్రతిమాలేడు.

"ఎరకా, బండీ పోతులు కొనరాదట్రా... మోత తప్పద్ది.." నాయుడి మాట.

"ఏళాకోళాలేనికి నాయుడు బావూ... మామే పశువులమయితే.. మాకింద మళ్ళీ పశువులా.." పాయమ్మ బాధగా అంది.

తవిట్నాయుడికి అందులో ఏ హాస్యం గోచరించిందో కాని పడి పడి నవ్వాడు.

ఇద్దరూ తలలు దించుకు నిలబడ్డారు.


"... నాకు బాధలేదు.. పనోడు, మిల్లు డ్రైవరూ ఎళ్ళిపోతారు..." మళ్ళీ అన్నాడు తవిట్నాయుడు.

"తూపడో.. దాపడో ఆడినప్పడల్లా ఇచ్చుకుంతన్నాం... మళ్ళాపండగంతే, పబ్బమంతే కట్నాలు ఇచ్చుకుంటున్నాం రైతుల్నాగ,.. దయతలపాలగాని.. బులిపింపు ఏనికి?.. నాకో పైసా మిగుల్తాది.. పిల్లలతో గెంజి తాగుదామని ఈ పుర్రాకులల్లా పడతన్నాను గాని మరి ఏనికి?.. మీకు తెలవ్ది కాదు..." ఎరకడు ఆర్తిగా అన్నాడు.

"ఎళ్ళండి.. ఎళ్ళి బేగి రండి.. కరెంటు పోగలదు.." నాయుడి మాటతో ఇద్దరూ మళ్ళీ పరుగు తీసారు.


పాయమ్మతో పాటు ఎరకడికీ అలికిగానే వుంది. ఆకలిగానే వుంది. అలవాడుపడ్డ ప్రాణాలయినా 'జాపోసి' పోతున్నాయి.











"వాయుడు గుళాము మాటల్లేట్టేసి లేటు సేసే వాడు.. మరీ సీకటి బడిపోయింది. ఇంటికాడ పివ్వ పిల్లలిద్దరూ... ఏటో ..." బితుకుగా అంది పాయమ్మ.

".. కోడి పిల్లలు మూసివారో లేదో..?" ఎరకదు అమమానంగా అన్నాదు.

"ఎవలువ్నారు ముస్తారు...?" ప్రశ్నించింది పాయమ్మ.

మాటలాడుకోవడం వల్ల పరుగు నెమ్మదించిం దవి తలుచుకొవి మాట్లాడాలవి వున్నానరే పెదాలకు సంకెళ్ళు వేసుకున్నారు.

కావి గుండెలో గూడు కట్టుకుంటున్న భయం ఆ సంకెళ్ళవి తెంచేసింది. "ఖిల్లు కాడ కాపలా ఎవలూ లేరు... మనుసులూ పోవి ఎవులూ లేవు..." పాయమ్మ మాటనే ఎరకడి కళ్ళూ తెలుపుతున్నాయి. మిల్లోళ్ళు ఎక్కడ ధాన్యం తీసేస్తారోనవి ఇద్దరి భయ మూను. ఒకసారిలాగే పది తూములు పదిపుట్లుకి తొక్కొచ్చాయి. అడిగితే "కొలవడమే తొక్కయుం డాల, మీరు కొన్నప్పదు... అనుమానమెవల మీద..." మిల్లు యజమావి మాటతో నోళ్ళు మూసుకొన్నారు.

ఇద్దరూ ఇల్లు చేరుకున్నారు.

పెంటదు కోళ్ళు పట్టబోయి పడిపోయాడట... వాడి ముదుకులూ... ముక్కు అన్ని చెక్కుకుపో యాయి. బాధతో ఏదువు బిగబట్టి పిల్లను ఆడిస్తూ అమ్మా నాన్నలను చూడడంతోనే ఏడ్చేసాదు.

పాయమ్మ కొదుకువి ఓదార్చింది. పిల్ల పాల కోసం అద్దాల్లోకొచ్చి తదుముతుంటె రొమ్మివ్వబోయి, వాయుడి మాట గుర్తొచ్చి – ఎరకడి కేకకు లేచి – పిల్ల ఏదువు వివిపించుకోకుండా – గబగబా నెత్తిన బస్తా ఎత్తుకు బయలు దేరింది.

ఇంట్లో దీపంలేక వల్లకాదులా చీకటిగా వుంటే – పెంటడికి ఇంట్లోకి వెళ్ళడావికి భయమేసింది. చెల్లివి తీసుకొవి వీధిలాంతర్ల దగ్గరే ఇల్లు వదిలేసి ఆదుతూ కూర్చున్నాదు.

ఆలోచవలతో వున్న పాయమ్మ ఎరకదు కరెంటు పోవడంతో కాళ్ళు ఒక్క క్షణం ఆగిపోయాయి. అంత లోనే తేరుకొని చీకట్లోనే అడుగులు వేస్తున్నారు.

"అమ్మా..." అరుస్తూ పాయమ్మ మూట ఎత్తేసింది. కాలికి ఏదో గుచ్చు కొవి చురుక్కుమ వడంతోవంగొవి కాలివి తదుముకుంది. అంతలోనే కూర్చుండి పోయి కాలివి తదుముకుంది. మేకు దిగబడివట్లుంది.

"ఓరయ్యా.." బాధను బిగబట్టుకొవి పాయమ్మ పిలవబోయింది.

కావి ఎరకదు పెళ్ళాన్ని గమవించకుండానే మిల్లు చేరుకొవి మూటపడేసి వెనుదిరిగి చూసాదు. 'మెల్లిక వస్తంది గావాల..' అనుకుంటూ అక్కడే కూర్చుం డిపోయి తువ్వాలుతో ముఖం తుడుచుకున్నాదు. గొంతు పిడచగట్టుకు పోయింది తాగడావికి నీళ్ళు – అడగాలనుకున్నాదు వాయుడివి. కావి వాయుడి భార్య గుర్తొచ్చి ఆగిపోయాదు. ఆవి దయితే.. "ఇయ్యాలప్పదు ఇవ్వకూడదంటుంది. లక్షివారం' అంటుంది. గలానలు, చెంబులు మీరెత్తిపెట్టుకొవి దాగినా... అవన్నీ ఇప్పదు ఎవుదు తోమగలరు.. నాకు శక్తే లేదు.." అంటుంది.

అందుకే నీళ్ళడగడం వృధా అనుకున్నాదు.

దావికి తోడు కరెంటూ లేదు.

"ఏటిదింకా రాలేదు...? పాయమ్మా..." అను కుంటూ మళ్ళీ మిల్లులోంచి వెనక్కి వచ్చాదు. దారిలో పాయమ్మ అవుపించింది. పాయమ్మను ఆ పరిస్థితుల్లో చూడడంతోనే ఎరకదు బెంబేలెత్తి పోయాదు.

"ఏటయిందే.." అంటూనే కాలివంక చూసాదు. దబ్బలం లాంటి మేకు పాదంలెల్లి చొరపడి పైకే వచ్చేసి వుంది. చీకట్లో తదుముతూ తెలుసుకు న్నాదు. చేతులకు తడిగా తగిలింది. రక్తం.... అగ్గిపుల్ల వెలుగులో చూసాదు. అంతలోనే అగ్గిపుల్ల ఆరిపోయింది.

చీకటి మళ్ళీ గూడుకట్టుకుంటోంది.

అప్పదే కరెంటు రావడంతో... అవతలి వీధి చివరి లాంతరి వెలుగు – నీళ్ళుండే దారిపై సన్నగా పదు తోంది.

ఇంతలో అటుగా పోతున్న బారికప్పదు ఎరకడ్ని, పాయమ్మను చూస్తూ దగ్గరకొచ్చాదు. "ఏటి సేత్తా మురా బారికీ..." ఎరకదు అడిగేదు.

"అస్పెట్లికి ఎల్తే వందలుండాల... అయినా ఇయ్యా లవుడెళ్ళినా పారుగూర్లో డాకటేరు వుంతాడనేటి... మూసేసి ఆయనూరెళ్ళిపోదూ.." అప్పదు అన్నాదు.

"అయితేటంతావురా..." మళ్ళీ అడిగాదు ఎర కదు. ఎరకడికి కాళ్ళూ చేతులు ఆడడం లేదు. బిక్కు బిక్కుగా చూసాదు. "పరవల్లేదు..." అంటూ అప్పదు ఎరకదు వీపుమీద తవ్వాలు చించి పక్కన పెట్టాదు. తర్వాత 'కళ్ళు మూసుకోయమ్మ..' అంటూ మేకు చివరను తన చేతితో పట్టుకొవి, 'ఎరకా కాలు కద ల్నివ్వకూ.." అంటూ చటుక్కున లాగేసాదు.

"అమ్మా... ఆ..." అరుపుతో ఏడ్చిందుకుంది పాయమ్మ. రక్తం చిత్తున, తుళ్ళుతుంటే సుమ్మగుడ్డ తీసి దావికి విప్పంటించి .. కాలుతున్న గుడ్డ పొగ ముద్దవి గాయం మీద అంటించేదు అప్పదు. అలా అంటిస్తున్న ప్రతీసారి... "అమ్మా.. బాబో..." అంటూనే వుంది పాయమ్మ. రక్తం చిమ్మటం – పొగ పట్టడంవల్ల కాస్తంత తగ్గింది. దావిమీద చించిన తువ్వాలు గుడ్డ కట్టాదు. "రేపు ఆకొక రవ్వ తెచ్చిస్తాను కట్టండి.. పెయ్యి కవపడ్డం లేదు ఎతకతన్నాను... మరి వస్తాను. బయం లేదమ్మి..." అంటూ వెళ్ళిపోయాదు బారికప్పిగాదు.

"నీవింటికెళ్ళు... నేనే ఏదో పవి నూసుకొవి వస్తాను.." బలవంతం మీద ఎరకదు పెళ్ళాన్ని ఇంటికి పంపించేసాదు. అక్కడ మండి గబగబా మిల్లుకి పరిగెత్తాదు.

ఎరకడివి చూడ్డంతోనే ".. కరెంటు పోయినా, వచ్చిన తర్వాతయినా వెంటనే నీవొస్తే మిల్లాడిద్దా మనుకున్నాను.. నువ్వేమో రాలే... రేపు పెందలే

రా అందరికన్నా ముందు వీవే ఆడేస్తాం ఎళ్ళు..." అంటూ బయటకు వడుస్తున్న వాయుదు వెంట వడిచాడు ఎరకడు. చెప్పాలనుకున్నది వెంటనే చెప్ప లేక పోయాడు. చెప్పేసరికి మిల్లుకి తాళం పడింది. అప్పటికే మిల్లు పనోళ్ళూ వెళ్ళిపోయారు. ఎరకడు అసహనంగా... విస్తేజంగా ఇంటివేపు వడిచాడు.

ఇంటికి రావడంతోనే పెళ్ళాం 'ఏటయ్యింద'వి అడిగింది. "రేపు పెందిళే ఆడుతారుట.." అంటూ విషయం చెప్పాడు.

ఎరకమ్మ దీపం ముట్టించి పెట్టింది. చంటిపాప ఏడుస్తోంది. పెంటడికి ఏమయ్యిందో మట్టినేల మీదే గోనయినా వేసుకోకుండా పదుకుండి పోయాడు.

పొయ్యి ముట్టించడంలో, వంటలో సాయమ్మకు సాయపడ్డడు ఎరకడు. వంటయేసరికి చాలా వేళ యింది. అప్పటికే పొద్దంతా చేసిన పనికి వళ్ళు సురసుర లాడుతుంటే చల్లని వీళ్ళే స్నానాలు చేసారు. ఎంత జాగ్రత్తగా పోసుకున్నా సాయమ్మ కాలు తుడిచిపోయింది. ఎరకడు చెప్పిన జాగ్రత్తలు ఎగిరిపోయాయి.

తరువాత అందరు పిల్లలూ వచ్చాక, పెంటడ్ని లేపింది. అందరికి వడ్డించితే తినేసి అరుగుమీద పదుకోడానికి వెళ్ళారు. పెంటడు మాత్రం తినలేదు. తినిపించమన్న వాడి పేచీ వెరవేర్చక తప్పింది కాదు.

అందరి భోజనాలయిపోయినా అసిరిగాడు రాలేదు. సాయమ్మ ఎదురు చూసింది. ఎరకడి కేకతో అందరితో పాటు తనూ పదుకుంది.

సాయమ్మ అంత అలసిన శరీరంతోనూ విద్రలోకి జోగిపోకుండా 'ఈ కాల్నుండి రేపటి నుండి పమ లెలాగవుతాయో..? మిల్లాడించి తీసుకు వచ్చాక తవుదు సెరగాల, మూకలు తియ్యాల సిట్టు తవుదు, మెత్తని తవుదూ చెరిగాకనే అమ్మాల... మిల్లో డికి మాత్రం అమ్మకూడదు. వాదు గోనికి అంకేం మడతేస్తాదు...' ఎన్నెన్నో ఆలోచిస్తూంది.

ఎరకడు కూడా అదే పరిస్థితిలో వున్నాదు "... రేపు 'ఎగరం లెగిసి మిల్లుకు ఎల్లాల... ఈలుంతె మిల్లు పనోళ్ని, డ్రైవర్ని లేవుకు రావాల... లేదంటే మిగతా జనం "ఎక్కువ కదా, అవి ఆకర్న ఆదుదురు ముందల మావాడే అంతే.. మావాడే.. గోలసేత్తారు. నాయుడికి కోపం వస్తుంది. రేపు రమ్మంటాదు... అమ్మో..." ఎరకడికి బయమేసింది.

"ధాన్యం తీసేరు కదా..." ఇద్దరి వెన్నులోనూ భయం.

ఆవలించుకొస్తున్న ఆలోచనల్ని కౌగిలించుకు పదుకున్నారేతప్ప... ఒకర్నొకరు కౌగిలించుకోలేదు.. ముద్దులు పెట్టుకోలేదు... ఊసులాడుకోలేదు... బాసలు చేసుకోలేదు.. మొగుడూ పెళ్లాలమన్న గుర్తూ రాలేదు.

సూరీడుకి తెలివే వచ్చిందో... పాప పుణ్యాలకు సాక్షి తానే – అవి గుర్తే వచ్చిందో తూరుపు కొండల మాటున తొంగి చూడక ముందే – ఎరకడు తెల తెల వారక ముందే మిల్లుకి, అక్కడ నుండి మిల్లు పనోళ్ళు, డ్రైవరింటికి వెళ్ళి లేపాడు.

"మిల్లు గల ఓవరు కంతే.. వీవే నాయుడిక్షె




-పోతున్నావే.. మా పీక మీదికి! వదొస్తాము... వీవు తొంగోవు... ఎవుర్నీ తొంగోవివ్వవు..." వినుకున్నాదు మిల్లు డ్రైవరు.

ఎరకడు బ్రతిమలాడుకున్నాదు.

అప్పటికి తెల్లవారడంతో డ్రైవరు లేచి ఎరకడి వెంట వడిచి వాయుదుగారింటికి వెళ్ళి తాళాలు తీసుకొవి మిల్లుకు చేరుకున్నారు. "ఇంత పెందళ్ళే ఇన్నోటు ఆడాలంతే.. సెకసెక పని సెయ్యాలంటే టియ్య తెప్పించు" డ్రైవర్ మాటతో ఎరకడే వేరుగా వెళ్ళి 'టీ' తెచ్చిమరీ ఇచ్చాదు. తను తాగాలనుకున్నా తాగలేదు. మిల్లాడించడానికి డబ్బులు చూసుకొన్నాదు. లెక్క పెట్టుకొవి ఏదో అంచవాలు వేసుకున్నాదు. ఇంతలో పని గుంటలతో పాటు వాయుదూ వచ్చాదు.

మిల్లుకి మొక్కినాక తిరగడం ప్రారంభించింది. ధాన్యం లెక్కలు గట్టి గల్లాలో పంపుతుంటే డబ్బాకో 'రాయి' వేసి రాళ్ళవి లెక్కపెట్టి – లెక్కలు గట్టి 'యాభై వాల్రూపాయలు...' అన్నాదు వాయుదు.

"అదేటి బావూ.. అంతెక్కువ...?" నోరు వెళ్ళబె ట్టాదు ఎరకడు.

"ఏటంతే... వేనేటి సెప్పేదిరా... రేట్లు పెరి గినాయి. దాన్నం, బియ్యం రేటు పెరగడం వగ్గీ, కరెంటు సేర్జీలు పెరిగినాయి... కరెంటు బిల్లు కడ తోటికి కళ్ళు తిరగతన్నాయి. ఇంతదివమీద వాకు.., దీజలు.. మడ్డి ఆయిలూ అన్నీ పెరిగినాయి... ఎవు లికయినా అదుగు.. లోకం తోటి గావి వీవొక్కటి తోటి కుదురా..." సుదీర్ఘంగా చెప్పాదు వాయుదు.

ఎరకడు కిక్కురుమనలేక పోయాడు. తన దగ్గ రున్న ముప్పయి రూపాయలు వాయుడి చేతిలో పెట్టి, మిగిలిన ఇరవై వాలుక్కీ తవుదు తీసుకోమన్నాదు.

"తవుదు డబ్బా వాలుగు రూపాయలు... వాకారు డబ్బాల తవుదొస్తాదిరారే.." అన్న వాయుడి మాట విని తుళుక్కు పద్దాదు ఎరకడు.

"అదేటి బావూ... అన్నీ పెరిగి, తవుదు రేట్లు పెరక్కపోడం నేయమేనా..." ఎరకడు అడిగాదు.

"వారారే... పిచ్చిమొద్దూ.. తవుదు మవ్వా.. వేను తినమురా, పశువులు తింతాయి అందుకే ఆటి రేటు పెరగలేదు..." నవ్వుతూ అన్నాదు వాయుదు.

'మరి కరెంటు తిని, దీజిలూ.. ఆయులూ తాగు తామేటి? మరవెలాగేటి పెరిగినాయి?" అవి ఎరకడు అడగబోయి ఆగిపోయాదు. అడిగితే మళ్ళి తనవె క్కడ తెలివితక్కువ్వాడి కింద జమ కడతాడోనని వూరికుండి పోయాదు.

అపడే సాయమ్మ కుంటు కుంటూ వచ్చింది.

"నీవేవికే వచ్చేనావు.." ఎరకడు అడిగాదు.

"బియ్యం గట్రా మోస్తునప్పదు కాపలా వుండక పోతే... బుర్రలు పడిపోను వలుగురూ వాలుగు పిడికిల్లు తీస్తే సేవ.." ఆ ఆలోచనా భయాన్ని వెళ్ళ గక్కడానికి వాయుదు ముందుండడంతో ఎరకడికి సమాధాన మీయలేకపోయింది సాయమ్మ.

ఎరకడు పెళ్ళాన్ని ఏదో అనబోయి దృష్టి మిల్లు మిషనువేపు పడి ఏమీ అనలేదు. మిల్లు 'ఝూ...ఫీ' కలయికతో శబ్దం చేస్తోంది. మధ్యలో బెల్టు చట్రం నుండి జారిపోయి మిల్లుఆగిపోయింది. ఆగిపోవ డంతో ధాన్యం ఎక్కడ ఆగిపోతాయోనవి సాయమ్మ కలవరపడింది.

స్విచ్ ఆపి, బెల్టు మళ్ళీ ఎక్కించి – చట్రం తిప్పి – స్విచ్ వేయడంతో బెల్టు కనిపించకుండా తిరి గింది. ధాన్యం బియ్యం కలసి పదుతుంటే చాటలో తీసి మళ్ళీ గల్లాలో పోసాదు డ్రైవరు. దావి మధ్యలో వున్న బల్లల్ని సుత్తితో కొట్టాదు. శబ్దం మారింది. బియ్యమిప్పుదు పలుచగా కాకుండా మామూలుగా పదుతున్నాయి.



ఎరకదు చీపురు పట్టుకొని మిషను చుట్టూ పడివ గింజల్ని ఊడ్చాడు. దూరంగా తుళ్ళిన గింజల్ని సాయమ్మ ఒక్కొక్కటే ఏరింది. అంతలోనే తవుదు చిట్టుగదికి వెళ్ళి చూసొచ్చారు. మెత్తటి తవుదు వేరేగా పదుతుంటె గోనెతో పట్టారు. కాని మిల్లుకి బోలెడన్ని బొక్కలున్నాయి. తవుదు వెళ్ళే గొట్టానికి కన్నం వుండడం కాక, ఇంకో గదికి వెళ్ళకుండా చెక్కబల్ల అడ్డు పెట్టడంతో ఆ ఖాళీల గుండా బోలె డంత తవుదు వస్తూ పోగవుతోంది. పైగా చిట్టుగది కిటికీల నుండి తవుదు వచ్చి నేలమీద ఇసుక పొరలా పేరుకు పోయింది. దాన్ని నాయుదు ముట్టనివ్వడు. సాయమ్మకి ప్రాణమొప్పక ఆ తవుద్ని తీయబోయింది.

"సికేటి కొత్తే... ఈరోజా...? పాలపెయ్యి తింతాది.. వున్నేలేయే... మరీ ఏవికా పీసుతనం?" నాయుదు ఎగిరి పద్దాదు.

ఎరకడికీ అడగాలనే వుంది. కాని అడిగితే అస లుకే ఎసరెట్టేస్తాడని.. బియ్యమే తీసేస్తాడని భయం వేసి తన పీక తనే నొక్కుకున్నాదు.

బియ్యం కూడా మిషను వెనకాల పదుతున్నాయి. అవి తిరిగి రావు. 'పైగా లోపల అరుందట. దానిలో బియ్యం తెలీకుండా ఇడికుంటాడట' అందరనుకున్న మాటే సాయమ్మ మెదదూ తొలిచేయడంతో తట్టుకో లేక పోయింది, అంతే అడిగేసింది "... అన్నాయం.. సేనా అన్నేయం... ఎవుడికి తెలదని... మిల్లు కున్న బొక్కలు..." సాయమ్మ సాగదీసింది.

"లోకంలోట నువ్వే మిల్లాడిస్తాన్నావేటే..? ఎందుకు మీకిష్టం లేపోతే మిల్లాపేస్తాను. ఎళ్ళి ఏప క్కార్ల ఆడించుకుంటారో ఆడించుకోండి... మరి నాదగ్గిరేల...?" తీసుకుపొమ్మన్నా తీసుకుపోలేరని నాయుదు ధైర్యంతో అన్నాదు.

"వున్నార్లే ఆడించడంకి అగ్గి దిగుతుంతే, ఇంక పక్కూరా'' అని మనసులోనే అనుకొని "ఆడోలు.. ఆడోలు నోటికి అడ్డేటి...? అవేవి పట్టించుకోకండి..." సర్దాదు భార్యవేపు కోపంగా చూస్తూ.

నాయుడి ముఖం రుసరుసలాదుతూనే వుంది.

మిల్లు పనోళ్ళు తమ డొక్కులు, డ్రైవరి డొక్కు, మరో పెద్ద డొక్కు తెచ్చి ఎరకడి ముందు పెట్టారు. సాయమ్మ అరచేతులతో వేయబోయింది. డ్రైవరు అడ్డుకొని చేతికి సావుడొక్కిచ్చి "మూడు కొలిసి అందల, రెండిందల ఒక్కొక్కటేసేసి, ఆ సివర్న నాదాంట్లో రెండు డొక్కులు పడియ్యి..." అన్నాదు.

'కూలివ్వడం లేదా..' అని స్వగతంగా పైకే అను కున్న సాయమ్మ చెప్పిన ప్రకారం వేయక తప్పింది కాదు. 'మిల్లెజమానింకా డొక్కొకటి ముష్టోడిలాగ ముందరెట్టేస్తే..' తనలో తనే అనుకుంది. "పంపకా లయినాక రావలసిన ఇరవై నాలుగు రూపాయలకి తవుదు కొలిసేయండి..." నాయుదు కేకేసాదు.

ఎరకదు తవుదు కొలుస్తుంటే... "అందల మాక లుంతాయి. ఇంటికి అట్టికెల్లి సెరిగినాక ఇద్దంలే... తూమడో.. అరడ్లో మాకలొస్తాయి.. జావ సేసు కున్నా అవుతాది. రెండు పూటలు తాగొచ్చు.." అడ్డుపడుతూ అంది సాయమ్మ.

ఎరకదు మరేమి మాట్లాడలేదు.

'ఇంటికెల్లి సెరిగి మెత్తినిదీ.. సిట్టుదీ కలిపే పంపిస్తాంలే...' నాయుడితో అంది సాయమ్మ. 'అలాగేనమ్మ... నీమాటే కదా..." గొణుక్కుంటూ వెళ్ళిపోయాదు నాయుదు.

సాయమ్మ కాపలా వుంటే బియ్యం, తవుదు మూటలన్నీ సాయంత్రం దాకా మోసాదు ఎరకదు. మధ్యలో అరగంట ఆగి గెంజి మెతుకలు తాగి, భార్యకూ కేరీజుతో కొంత తిండి పట్టుకొస్తే మిల్లు లోనే తింది సాయమ్మ. సాయంత్రానికి సరంజామా అంతా ఇంటికి చేరినా వదుము నారయిపోయింది. ఆపరేషన్ కుట్టు దగ్గర దురదెక్కువయి పోయి పడివ దుమ్ముధూళికి అది రేగుతోంది. సాయమ్మయితే అలబొద్దన్నం తిని, పెంటదు అంబలి కావాలని ఏడిస్తే సొరుగోళ్ళకడిగి అంబలిచ్చి తను తవుదు చెరగడంలో పడింది. మాకలు ఆరడ్లకు పైనే బయటపడటంతో బాధని మర్చిపోయింది. కాని కాలిగాయానికున్న కట్టు జారిపోయి తవుదు కూరు కుపోయివున్నా పట్టించుకోలేదు.

ఎరకదు తవుదు మిల్లుకిచ్చి, మిగతాది ఏకాశి రైతుగోరికి ఇచ్చేసి వచ్చాదు.

దీపాలు ముట్టించే వేళ దాటేసరికి వంటా, స్నానం సాయమ్మ ముగించింది. ఎరకదు నీళ్ళ


కఠిన పరీక్షలలో నెగ్గుకొచ్చిన కలియుగ సీత



సీతా వాటర్ ఫిల్టర్ గొప్పతనం మీకు తెలుసా?

★ మీరు త్రాగే ప్రతిచుక్క నీరు ప్రత్యేకంగా తయారు చేయబడిన హై టెక్నాలజీ కాండిల్ ద్వారా వడగట్టబడుతుంది.

★ అంతేకాదు: అదనంగా అమర్చిన మరో కాండిల్ వలన నీరు మరింత త్వరగా ఫిల్టర్ అవుతుంది.

★ ఇది ప్రఖ్యాతిగాంచిన సేలంవారి స్టెయిన్‌లెస్ స్టీల్‌తో తయారుచేయబడినది.

★ ఇంకా ప్రత్యేకత - 10 సంవత్సరాల గ్యారంటీ.

ఉచితం




17 లీ, 24 లీ, - 34 లీ,
సైజులలో లభిస్తున్నాయి.

DISTRIBUTORS FOR A.P.
ELITE AGENCIES
5-4-481, NAMPALLY STN. ROAD, HYDERABAD-500 001
PHONE: 43935, 44920

M&R / MEGHAA

పోసుకొని వచ్చాడు. బియ్యం బస్తాలమీద పెంటడు పొర్లుతూనే వున్నాడు.

పనయ్యి ఇలా కూర్చుందామనుకుంటుండగా పోలయ్య అసిరిగాడ్ని ఈడ్చుకుంటూ తగువుకి వచ్చాడు.

"మా యయ్య స్నానం సేస్తూ కోకమార్చుకుంటూ గైవం మయ్యి గట్టుమీద పెడితే పట్టుకుపోయాడు. అందులున్ని డబ్బులు పాతికా కర్చుసేసినాడు. పొరుగూరు సిలిమీనూస్పీ, పులావులు మేస్తుంటే నాకు దొరికినాడు. కావలంటే సాచ్చీకం మనూరి గుంటల్ని అడగంటి.. పిల్లల్ని కాస్తే సరిపోదు... పెంచాల.. ఊరి మీద వదలీకూడదు... ఆడు దొంగపన్లు ఇపటికి రెండు దపాలు సేసినాడు.. ఏటంతారు.. మీరు సూత్తారా... నన్ను సూడమంటారా...?" పోలయ్య అంటూనే అసిరిగాడ్ని ముందుకు తోసాడు.

అసలే చికాకుగా వున్న ఎరకడికి పెనం మీద నీటి చుక్కేస్తే పేలిపోయినట్టు పిచ్చెక్కినట్టయిపోయింది. కోపంతో వూగిపోతూ అసిరిగాడ్ని అందిన చోటల్లా తన్ని తన్ని కుళ్ళబొడిచేసాడు. అసిరిగాడు ఏడుస్తూ... కాళ్ళా వేళ్ళా బడ్డా ఫలితం లేకపోయింది. ఎరకడుని ఎందరడ్డుకున్నా ఆగలేదు. ఆ కోపంలో అడ్డుకున్న సాయమ్మ చెంపకూడా పగిలిపోయింది. పెంటడు ఏడుపందుకున్నాడు.


మూగిపోయిన జనాన్ని కేకలేస్తూ ఎవరో పంపించేసారు.

'ఆకలితో వుంటే తెలిసొస్తాదిరా...' అంటూ కొడుకుని కొట్టుగదిలో పడేసి తీస్తే తన మీద ఒట్టే' నని మరీ కంగించాడు. తరువా తేరుకొని "పోలయ్యా... నీకివ్వాల్సిన పాతికా రేపూ ఎల్లుండో సేసి ఇస్తాను..." అభ్యర్థనగా ఎరకడు పలకడంతో పోలయ్య వెళ్ళిపోయాడు.

ఆరోజు రాత్రి ఎవరికీ అన్నాలు సయించలేదు. అసిరిగాడికి అన్నమూ అందలేదు.

తెల్లవారింది.

ఎరకడు బియ్యం కొలిచాడు. లెక్కలు గట్టాడు. "పుట్టెడు దాన్నంకి పుష్టెడు బియ్యమయ్యిండీ పందుం పడలేదు.. ఎనిమిది కుంచాల రొండడ్లు..." పాలోచనగా అన్నాడు.




"పిట్టలూ... పశువులూ... మిల్లు పిశాచాలు తింతే ఇంకెక్కడ పుట్టుకొస్తాయి..." సమాధానమిచ్చింది సాయమ్మ.

పది పుట్ల ధాన్యం దగ్గర సచ్చీసెడీ వందుకు 'నూటా యాభై' రూపాయలు దాక మిగులు లెక్కకందింది. ఇంకా పొయ్యిలోని కర్రలూ... కంపా... లెక్క వేయలేదు. అంతలోని గుర్తొచ్చి చూసుకుంటె పాతిక తగ్గి నూట పాతిక అయింది.

కష్టం.. వల్లూ ఇల్లూ గుల్లయిపోవడానికి విలువ వేసుకోలేదు.

"అసిరీ.." అంటూ తలుపు తీసి సాయమ్మ చూసింది. అసిరిగాడు లేడు. కిటికీ దండీలూ లేవు.

సాయమ్మ పరుగున వచ్చి విషయం భర్తకు చెప్పింది.

"పోనీ.. ఎటోపోనీ.. వచ్చినా తిండెట్టకు... దరిద్రం కొడుకు పుట్టలేదనుకుంటాం..." అంటున్న ఎరకడి మాటలకు సమాధానమివ్వబోయింది సాయమ్మ. కాని పిల్ల ఏడుపుతో వీధిలోకి పరుగుతీసింది.

బియ్యంకోసం సంచులూ, తపేలాలతో వీధిలో వాళ్ళు వస్తున్నారు. అరువులు అడుగుతున్నారు. తను ధాన్యం కొన్నప్పుడు ఇచ్చిన సమాధానమే వీళ్ళు బియ్యం తీసుకువెళుతున్నప్పుడు అంటున్నారు. అందుకే ఏమి అనలేక 'ఈసారికి తీసికెళ్ళండి... నాల్రోజుల్లో నేన నతల ఇవ్వాలి. మరి మీరు బేగి ఇచ్చేండి' అని మాత్రమే అనగలిగాడు ఎరకడు.

అటు చూస్తే పెద్ద అప్పలు... ఇటు చూస్తే అంతా చిన్న మొత్తాల్లో రావలసి వుంది. అదంతా కూడగట్టి, లెక్కకట్టి ఇయ్యాల... అబ్బా.. తల వేడెక్కిపోయింది ఎరకడికి.

ఇంట్లోని బియ్యమన్నీ వీధిలోకి వెళ్ళిపోయాయి.


ఇంట్లో తిండికి కొనుక్కోవాల్సి వచ్చింది.


పది రోజులు గడిచాక అరువు ధాన్యం ఇచ్చినవారు చెల్లించమని వచ్చారు. ఎరకడు డబ్బు ఇవ్వలేకపోయాడు. సర్దిచెప్పాలని చూసాడు. "ఈసార్రా... ఏముఖమెట్టుకొని వస్తావో సూత్తాం'... అంటూ వెళ్ళిపోయారంతా.

ఎరకడు అరువు డబ్బులు అడగడానికి ఇల్లు.. ఇల్లూ తిరిగాడు. ఆ తీసికెళ్ళిన వాళ్ళూ కాలాడితే కడుపాడిన వాళ్ళే..' అని మొదట్లో అనుకున్నా తరువాత తనమీద ఒత్తిడికి తట్టుకోలేక కటువుగానే అడిగాడు.

కొంతసొమ్ము వసూలయితే దాన్ని రేపివ్వచ్చులే-నని పెట్టెలో పెట్టాడు. ఆ రాత్రి ఆలోచనల మధ్య సత్తెమ్మ తన చిన్నకొడుకు అసిరిగాడ్ని ఎత్తుకొని కనిపించింది. "ఈడ్ని గొప్పోడిని సెయ్యాల.. కడుపు నిండా తిండెట్టాల" ఆమె మాట వినిపించింది. ఎరకడి కళ్ళలో నీళ్ళూరాయి. 'సరయిన తిండెట్టలేకే కదా, ఆడ్ని పనిలోకి పంపాడు... ఆడు పనిలోకి ఎల్లనన్నాడనే కదా తిండెట్టలేదు. ఆ తిండెట్టలేదనే ఆడు కిందురుకున్నాడు గని... ఆకలికి, ... అందర్నీ నూసి అవి కొనుక్కు తినాలనే ఆడలాంటి పనులు సేసినాడు. కోరిన తిండెడితే ఆడెందుకలాగయి పోతాడు?... లేదు... నానే సెత్తిమాలినోడ్ని.. దరిద్రుడ్ని... పిల్లలను పెంచలేనోడ్ని... ఎంతగానో ఏడ్చుకున్నాడు. 'అసిరిగాడొస్తే తిండెట్టాల... ఆడు- కోరినట్టు మంచి బట్టలు ఒక్కదపా అయినా తియ్యాల గదా... తీస్తాను.. నాను కావలసినని పెడితే ఆడే సెప్పినమాట ఇంటాడు... కాని నానన్ని ఇందరు పిల్లలుతో, సంసారంతో పెట్టగలనా?..." ప్రశ్నలూ - సమాధానాలు, నిట్టూర్పులు






– ఓదార్పుల నడుమ తెల్లవారింది.

అప్పలోళ్ళకి అందాకయినా కొంత ఇవ్వవచ్చని పెట్టె తెరిచాడు ఎరకడు. పెట్టెలో దానికి పది రూపాయలు తక్కువొచ్చాయి. పెళ్ళాన్నడిగాడు. పిల్లల్ని అడిగాడు తెలీదన్నారు. తరువాత ఏ రాత్రో అసిరిగాడే ఈ పని చేసాడని పిల్లలద్వారా తెలిసింది.

ఎరకడికి ఆ పరిస్థితులో పది రూపాయలూ పదొందల్లా కనిపించింది. అసిరిగాడ్ని నరికి పోగులు పెట్టాలనిపించింది. రాత్రి ఆలోచనలేవీ అడ్డుపడ లేదు.

అంతలోనే ఆకాశం పేలిపోయిన వార్త... కోరీ లారీలో రాత్రికి ఇంటికని తిరిగి వస్తున్న పెద్దపిల్ల లిద్దరూ లారీ తిరగబడిపోవడంతో దెబ్బలు తగిలి ఆస్పత్రిలో వున్నారంటే వెళ్ళి చూసొచ్చారు మొగుడూ పెళ్ళాలిద్దరూ.

లారీవోళ్ళే డబ్బులు ఆలకింద ఖర్చు పెడుతు న్నారన్న ఆనందం కంటే వారి మండి ఈ నెల రావాల్సిన డబ్బులు రావని... పని లేక ఇవ్వరని తెలిసి ఆ ఆధారమూ తెగిపోయినట్టయింది.

సాయమ్మ కాలు బోదకాలులా పొంగుతూనే వుంది.

వాపుతో కాలు తోడేస్తోందన్న బాధ కంటే పెద్ద 'వ్యథే' కాలేదా కాలు సమస్య సాయమ్మకి. డాక్టర్లకి సూపిస్తే కాలెక్కడ తీసేమంటారోనని 'ఆసెట్లు' అంటె ఆమడ దూరమయిపోయేది. పైగా చేతిలో గవ్వల్లేక బలవంతం పెట్టలేదు ఎరకడు.

కాలముతో పాటు రుతువు మారింది.

వర్షాకాలం...

రెండేళ్ళుగా ఇళ్ళు నేయించకపోవడంతో సొప్పనా విపోయి, కుళ్ళిపోయి దోవిగట్టి ఇంట్లో కారుతోంది. తపేలాలు, చెంబులు, గ్లాసులు కారినచోటల్ల పెదు తున్నారు. పెంటడు వాటితో ఇల్లు బురద చేస్తూ బాగా ఆడుకొంటున్నాడు.

చేతి పిల్లకి జలుబూ, జ్వరం చేసి 'గురకా...గు రకా' మంటోంది శ్వాస.

పెద్దవాళ్ళిద్దరికీ కాస్తంత గాయాలు మాసిపోయి పనిలోకి మళ్ళీ వెళ్ళడం ప్రారంభించారు.

అసిరిగాడు పూర్తిగా తండ్రి దృష్టిలో పడటం మానేసి కనిపించకుండా తిరుగుతూ ఏ రాత్రి వేళ ల్లోనో కుండల్లో చొరపడి రోజంతటి ఆకలిని దొంగ చాటుగా తీర్చుకుంటున్నాడు.

సాయమ్మ ఇన్నాళ్ళు కాళ్ళే కదలలేపక పోయేది. ఇప్పుడు మొత్తం శరీరమే కదపలేక పోతోంది. ఆ కాలు లోపల కుళ్ళిపోతున్నది కాక శరీరంలోని నరా లన్నింటిని పీక్కు తింటోంది. కుళ్ళుకంపు కూడా రావడం మొదలయ్యింది.

పెంటడు వీధిలో పరిగెడుతూ జారిపడి, పరిగె డుతున్న పోతుల కింద పడిపోయి చెయ్యి విరగ కొట్టుకొన్నాడు. ఇంత చలాకీగా వున్నోడు ఏడుస్తూ మూల కొర్నోవడం తప్పితే మన్ను ముద్దయ్యాడు.

అన్నిటికీ మధ్య ఎరకడు నలిగిపోతున్నాడు. సగం సొమ్మే తీర్చినందుకు ఈసారి ధాన్యం ఇవ్వం పొమ్మ న్నారు షావుకార్లు, ఏకాశిరైతులు. పైగా ఇప్పుడు ఊర్లు లోకి 'ఫుడ్‌కార్పొరేషనోళ్ళు, సొసైటీవోళ్ళు' వచ్చి నగదు ధరావత్తు చెల్లించి మరీ పట్టుకు పోతుండడంతో ఎరకడి చెయ్యి ఇరుకులో పడింది. చెయ్యేకాదు బత్తుకే ఇరుకైపోయింది.

కష్టాలన్నీ కలిసొచ్చినట్టు నిరుడు కొని పాతర వేసిన ధాన్యం – పాతర తీసి చూసేసరికి గడ్డికట్టలు, గోతాములతోపాటు ధాన్యమూ కుళ్ళిపోయాయి. అది చూసి కళ్ళంట నెత్తురు పడింది ఎరకడికి. అయినా సత్తువ తెచ్చుకొని 'పోయినకాడకు పొల్లు వున్న కాడికి గట్టి' అనుకొని ఆ ధాన్యం మరిద్దర్ని కూలికిపెట్టి బాగు చేయించి బస్తాలు కట్టి ఇంట్లో వేయించాడు.

వేల చెమ్మగిల్లడం వల్ల జబువికి... ముక్కిన ధాన్యం మరింత పాడయిపోతుంటె పారెయ్యలేక ఎండపెట్టిన ప్రతీసారీ ఒక్కడూ కొంచెమేసి ధాన్యం ఎండబెట్టడం మొదలు పెట్టాడు. ఇప్పుడు వొంటి చెయ్య సాయమ్మ మంచానికి అతుక్కుపోయి మంచి నీళ్ళ సాయమే కరువైంది. ఊర్లోవున్న బాగార్లు బలిసి వుంటే బాగున్నావా – అవి వద్దురేమో.. వేలాడబడిపోతున్నవాడి దగ్గరకు వస్తే తమ మీదే చేరగిలబడి పోతాడనేమో, వంగి చూసి తొంగో డం లేదు.

ఎరకడు మూటకు మూటా ఆడించి తెస్తోంటే ఇంట్లో గండి గడుస్తోంది. మిగిలిన ఇద్దం.. వల్లం వుంటె ఎవులయినా వస్తే ఇచ్చేయడం పాయ్యిమీ దికి, కిందికి చూడ్డం... వారయిపోయిన నాలుక మీద కూర్రవ్వడం... ఇంతే.. దాంతో ఇంట్లో గింజలూ తగ్గిపోతూ వస్తున్నాయి. పైగా మట్టిగో డలకి, వర్షాలకి, పందికొక్కులు కన్నాలు పెట్టేసి బస్తాల్లో ధాన్యం... బియ్యం తిని బగురుబిల్లుల్లా బలిసిపోతున్నాయి.

ఎరకడి వ్యాపారం అర్థాంతరంగా ఆగిపోయింది. ఏం చేస్తే ముందుకెళ్ళడమా – ఆలోచిస్తూ వున్నాడు. పెళ్ళాంవేపు చూసాడు... మెడలో దారప్పోగే.. చెవిలో రోల్డుగోల్డు రింగులు. ఎప్పుడు కొన్నవో అప్పటికే రంగు వెలిసిపోయున్నాయి. మొదట్లో సాయమ్మ సంసా రానికొచ్చినపుడు వ్యాపారంలో చెయ్యి ఇరుకున పడినపుడు వున్న జవకాలు అమ్మేద్దామనుకుంటానే అమ్మలేదు. ఆటు తర్వాత దాని అవసరం ఎన్నో సార్లు పడింది. అయినా అమ్మలేదు.. తనకా పెట్ట లేదు. అలానే అన్ని సమయాల్లోనూ కాపాడుకుంటూ వచ్చారు. ఒకసారి పొరిగింటి మిత్తనోరి కోడలు ఊరె ల్తానని అడిగితే ఆ జవకాలు ఇచ్చారు. ఊరెళ్ళిన పిల్ల వారమయినా ఇంటికి రాలేదు. మిత్తనోరంతా ఏటి రాలేదాని కబురు పంపితే– బయలుదేరి మీ ఇంటికి వచ్చేసిందే– అని అట్నుంచి కబురొచ్చింది. అప్పుడు గాబరా పడ్డాడు. వెతికించారు. చిన్నగెడ్డ పక్కనున్న బోడి నూతిలో ఆ పిల్ల శవం కనిపించింది. ఊరెళ్ళిన కోడలు పిల్లా, దాని మొగుడూ దెబ్బలాడుకున్నారట. దాని మొగుడు అందర్లోనూ గుండచేసి బాదేసినా డట. అది భరించలేక ఆ కోడలుపిల్ల నూతిలో

దూకి చచ్చిపోయింది. చచ్చిపోయిన పిల్ల చచ్చింది కాక, తమనీ చంపింది. జువకాలతో దూకి చచ్చిపోయింది. పోలీసులొచ్చారు. పోస్టుమార్టం చేసారు... శవమొచ్చింది... ఎటొచ్చీ రెండుతులాల బంగారం జువకాలు మాత్రం తిరిగి రాలేదు. అడుగుదామనే సాయమ్మ, ఎరకడు అనుకున్నారు. 'కాని "పోలీసులతో లంపాటకం.. మీకే కేసు సుట్టబెట్టేస్తారు" అని ఇరుగూ పొరుగూ అనడంతో పల్లకయిపోయారు.

గతాన్ని విట్టూర్పుతో పాతేసాడు ఎరకడు.

'ఏదో సెయ్యాలి... లేపోతే పిల్లాజెల్లా ఆకలితో సచ్చిపోతారు..' అని ఆలోచించి ఆలోచించి వున్న రెండు బస్తాల బియ్యమూ అమ్మేసాడు. బాగా ముక్కిపోయి అన్నం పచ్చగా వుండడంతో ధర కూడా రాలేదు. అయినా తప్పలేదు. వచ్చిన అయిదొందల రూపాయలూ ధాన్యం సెల్లుబాటయిపోయి దొరక్క – పోగలవని ముందుగానే పెద్ద రైతుకి ఇచ్చేసాడు. లేదంటే సొసైటీ వోళ్ళకే ఇచ్చేస్తానన్నాడా రైతు. తీరా డబ్బులు చేతివపడిన తరువాత "... ఇదిగో వర్షాలు ఆగవీ.. ఎండలొస్తే పాతర్లు తీసినా సుఖంగాని ఇవ్వడు తీసి ఏమి సుఖం... నువ్వూ నేను మట్టితినాల..." అని రెండు మాటల్తో ఎరకడి నోరు మూయించేసాడు. ఎరకడికి ఏం చేయాలో తోచలేదు.

ఆవారం గడిచేసరికి ఇంట్లో ఆరడ్ల బియ్యమే మిగిలాయి. ఈవాళ, రేపుతో అవయిపోతే ఏటి తిని బతకడమో అర్థం కాలేదు ఎరకడికి. సాయమ్మ అదే విషయం మంచంమీది నుండి మూల్గుతోంది. తనొంట్లో రక్తం లేకపోయినా పిల్లదానికి కడుపు నింపాలని జీవచ్ఛవంలా రొమ్ములందించింది. ఆ పిల్ల దవడలు పీకినా గొంతు తడవక పోవడంతో, ఆ పిల్ల వచ్చీరాని పళ్ళతో రొమ్ముని కొరికేసింది. పన్ను దిగబడి రక్తం చిమ్మింది. పిల్ల వీపు పేలిపోయి మంచంమీది నుంచి కింద పడింది. ఏడుస్తూ వుంటె పెంటడు కడుపుమీద వేసుకొని లాక్కెళ్ళలేకపోయాడు. చెల్లిని ముద్దుపెట్టుకొని, తన చెయ్యిని – తల్లిని చూసుకుంటూ ఏడ్చేసాడు. సాయమ్మ కళ్ళు నీళ్ళతో నిండాయి.

ఎరకడు పిచ్చెక్కినట్లుగా తిరుగుతూనే వున్నాడు. డబ్బిచ్చినాయన ఇంటి చుట్టూ ప్రదక్షిణాలు చేస్తూనే వున్నాడు. దానికి తోడు ఇంటిపనీ వంటపనీ చేస్తూనే వున్నాడు.

ఎరకడికి సాయమ్మతో మాట్లాడాలనిపించింది.

"సాయా.." పిలిచాడేకాని పలికిన సాయమ్మతో ఏమాటా అనలేదు. పెదవి తెరవనే లేదు. 'అసలే రోగంతో వుంది. దాని మనసేనికి కుళ్ళబెట్టడము' అనుకున్నాడు. అక్కడ నుండి లేచిపోయి అరుగు మీద కూర్చొని ఆలోచనలో పడ్డాడు.

"ఈ ఇల్లు కూలిపోతంది... ఈ ఇంటికి గోడలు పిల్లలే... ఆలకే చెప్పాలి. పెద్దోలిద్దరికి సెపుతాను. జీతం డబ్బులు ముందు అడగమంటాను.. ఈ నెల ఆల సంపాదనతో గడిస్తే ఈలోగ ఆయన దాన్నం ఇస్తాడు.. మళ్ళీ నాను పనిసేసి నిలబెట్టు కుంటాను.



నా సాయను రచ్చించుకుంటాను...

పెద్దపిల్లలిద్దరూ వచ్చారు.

"అయ్యల్లారా..." దగ్గరగా పిలిచాడు ఎరకడు.

"ఏనిరయ్యా..." అడిగారిద్దరూ.

"...మరేమో రేపటితోటి బియ్యం సరి.. పైగా మీయమ్మ సూస్తే ఇలాగ, మీ యజమానికి ఈ నెల డబ్బులు ముందడగండ్రా... ఏటి..?" అడిగాడు ఎరకడు.

కొడుకులిద్దరూ తల దించేసుకున్నారే కాని జవాబివ్వలేదు.

"... ఏటిరా.. మాట్లాడరేట్రా..." ఎరకడు కుదిపేసాడు.

"..మరేమో... అన్నానేమా డబ్బులు అందేసుకున్నాం... బట్టల్లేవని.. నీవు తియ్యవని... మేము బట్టలు తీసుకొని టైలేరు కిచ్చేసినాం.. మరి బట్టల్లేవు... సింకి గుడ్డలేకదామకున్నని... అందుకే..." చిన్నోడు నేల చూపులు చూస్తూ చెప్పాడు.

"ఇంటిలోన ఈతసాపే లేకపోతే మీకు పదుకోడాకి పట్టెమంచం కావాలి.. ఏమిరా..? నాకు సెత్తిలేదు... గతిలేదు...! ఎళ్ళండ్రా... మీ బతుకులు మీరు బతకండ్రా.. నా వంట్లో రక్తం లేదు..." ఎరకడి కి అంతా అయోమయంగా వుంది.

పెద్దోడు పెదవి విప్పబోయాడు.

"... ఎళ్ళండేహే... నాకేటి సెప్పొద్దు.. బత్తెం తెచ్చినోడికే ఇంట్ల తిండి.. ఆ... అంతే.. లేపోతే లేదు..." కటువుగా అన్నాడు ఎరకడు. ఆ పిల్లలిద్దరూ చీకట్లోపడి అంత వేళలోనూ వెళ్ళిపోతుంటె ఎరకడికి పిల్చాలనిపించలేదు.

మళ్ళీ ఆలోచనలు.......

'నాన్న బిడ్డలకి తిండెట్టడం మానేసి, నాకెట్టమంటన్నానా తిండి...? మీ తిండి మీరు తినండ'ని తోలేడమా ఇది.. ఏటిది?–....

ప్రశ్నకు సమాధానమూ దొరకలేదు.

కంటికి పిల్లలిద్దరూ కనిపించనూలేదు... పరుగున వీధి చివరిదాకా వెళ్ళాడు. నిరాశగా మళ్ళీ ఇంటికి తిరిగొచ్చాడు. కుండలో అన్నం చల్లబడి వుంది. పిల్లకుక్కల్ని తరిమేసిన తల్లి కుక్కలా తనకు తనే కనిపించాడు.


సాయమ్మ కునుకు తీస్తోంది. పక్కనే పిల్ల కూడా. పెంటడు అరుగుమీదే తినకుండా పడుకుండిపోవడం ఎరకడు గమనించాలేదు. లేపి తిండెట్టాలేదు. తనూ తినలేదు.

తెలవారి లేచి చూస్తే కుండ ఖాళీగా వుంది. వారం రోజులు మాదిరి ఇదే జరుగుతోంది. "అసిరిగాడు ఇస్తిరాకులో అన్నం తిండం మేవా సెరువు గట్టుమీద సూసినాం, నిన్న ఈసింత సెట్టు కింద తింటన్నాడు' అందరూ అనుకోవడం విని కుండ ఎలా ఖాళీ అయిందీ అర్థమయింది ఎరకడికి. పగలంతా ఎంత పట్టుకుందామనుకున్నా పట్టుకు దొరకడం లేదు. రాత్రివేళప్పుడూ పిల్లిలా వచ్చి అన్నం ఎత్తుకుపోతున్నాడు.

ఆ రాత్రికి పెద్ద పిల్లలిద్దరూ వస్తారనుకుంటె రాలేదు. చాలా రాత్రిదాక ఎరకడు ఎదురు చూస్తూనే వున్నాడు. 'మళ్ళీ ఆల యజమాన్ని డబ్బులడగడానికి గాని రాత్రులు కూడా పనికని వుండిపోనారా?.. లేపోతే... అలిగి రావడం మానేనారా?'

ఎంత ఆలోచించినా ఎరకడికి అంతుపట్టలేదు.

'ఎలాగయినా ఈ రేత్రి కాపుకాసి అసిరిగాడ్ని పట్టుకోవాల... నయానో, భయానో ఆడ్ని నొంగదీయాల. ఆడు సదువుకుంటానన్నా సదివి సెడిపోకని మరీ



### "పెళ్ళికొడుకు"

ఒకసారి బాపూజీ ఉపవాసం విరమించాక నారింజపండు రసం ఆయన చేతి కందిస్తూ బాపూజీ బోసి నవ్వును చూచి నవ్వుతూ "ఓ! ఇంకేం పెళ్ళికొడుకులాగా వున్నావు" అంది సరోజినీ నాయుడు.

"ఆహా, మరి నువ్వు పెళ్ళికూతురువైతే అలాగే పెళ్ళికొడుకు నవుతాను" అని తాత బోసి నవ్వులు నవ్వారు.

— వేంపల్లి గంగాధర్

సెప్పి, ఆ ... టైలరు బాబుదగ్గర పనిలో ఎట్టాల.. నువ్వు పని సేసుకున్నావంతే సక్కన నువ్వు అడిగినవన్నీ తీరస్తానని సెప్పాల... ఆడు ఇంటెగనక ఆడూ బాగుపడతాడు.. ఇంటికొకరవ్వ సెయ్యి సాయమూ అవుతాది.. అసిరిగాడి వల్లంతా తడిమి ఎన్ని రోజులయింది...? ఎలాగున్నాడో... సిక్కిపోనాడో..." అనుకుంటూ ఆకాశంవంక చూసాడు. అర్థరాత్రయినట్లుంది. వీధిలోకి చూసాడు ఎవరో తచ్చాడుతున్నట్లుయింది... అసిరిగాడే.. ఆడే' నిర్ధారించుకున్నాడు ఎరకడు.

వెంటనే ఎరకడు ఇంట్లోకి వెళ్ళిపోయి పెరటి ద్వారం తీసి తలుపు చేరవేసి కుండలోని అన్నం వేరే కంచంలో దాసేసి ఖాళీ కుండ మీద మూత పెట్టి మామూలుగా వుంచాడు. తరువాత లోపలకి వెళ్ళి పడుకున్నట్లు నటిస్తూ చేరగిలబడ్డాడు. కాని నిజంగానే ఎరకడికి నిద్ర పట్టేసింది.

అసిరిగాడు నిక్కరెగేసుకుంటూ, పెరటి తలుపు తోసుకుంటూ వచ్చి ఆత్రంగా అన్నంకుండ అందుకున్నాడు. తేలికగా వుండడంతో ఆశ్చర్యపడుతూనే తెరిచాడు. వాడి ఆశ ఆరిపోయింది. ప్రాణాన్ని నిలబెట్టే అమృతం ఎవరో తాగేసినట్లయి వాడికి ఎక్కడ లేని కోపమూ వచ్చింది. కాలీ కుండతో పెరట్లోకి వచ్చి తన కసినంతా కుండమీద తీర్చుకున్నాడు. కుండంతా మట్టి కావడాన పెంకులు పెంకులుగా పెరటి గుమ్మమంతా పరచుకోగా వాటిని కాలితో తన్నుకుంటూ చీకట్లో కలిసిపోయాడు.

తెల్లవారిపోయిందని మెలుకువ వచ్చిన ఎరకడికి రాత్రి చేయి జారవిడుచుకున్నందుకు బాధ పడుతూనే వంటగదిలోకి నడిచాడు. అన్నంకుండ లేదు. అక్కడి నుండి పెరట్లోకి నడిచేసరికి కుండ పెంకులు దర్శనమివ్వడంతో ఎరకడి వళ్ళు మండిపోయింది. బంగారంలాంటి కుండ పాడుచేసినందుకు కోపం నషాలానికి ఎక్కింది. తట్టుకోలేక తిట్టాడు.

సాయమ్మ విన్నదేకాని మగడితో చెప్పాలనుకున్నది చెప్పలేక పోయింది. నీరసం నిలువెల్లా పరచుకుంది. పెదవివిప్పడమే ఆమెకు కష్టంగా వుంది.

ఆరోజు ఇంటిలో వంట చేయడానికి బియ్యం పూర్తిగా లేకపోవడం తలమీద పిడుగు పడినట్లయింది ఎరకడికి. అంతలోనే ఆ పిడుగు ఎవరో నెత్తిమీది నుండి దించినట్లయింది. ఎందుకంటే ఆ వీధిలో పెళ్ళి... భోజనాలున్నాయి. ఈ రోజుకు గడిచిపోతుంది' అనుకున్నాడు. పెళ్ళివాళ్ళు సాయం క్కోరి పిలిస్తే ఎరకడు వెళ్ళాడు. వంటల్లో.. వడ్డించడాల్లో ఎరకడు సాయపడ్డాడు. భోజి అన్నం కడుపునిండా తిన్నాడు. బంతిలో కూచున్న పెంటడికి చెప్పలేనంత సందడిగా వుంది.

వడ్డింపుల్లో తండ్రి వుండడంవల్ల అసిరిగాడు భోజనాలకు రావడానికి కుదరలేదు. అప్పటికే తోటి పిల్లలు 'మీ అయ్యున్నాడ్రా... కొట్టేగల్డు..' బెదిరించారు. రాత్రి కూడా భోజనం లేకపోవడం, మంచి పెళ్ళి భోజనం తప్పిపోవడం అసిరిగాడికి చాలా బాధగా వుంది. ఎండిపోయిన పెదాల్ని చప్పరించుకున్నాడు. ఆకలికి తట్టుకోలేక అటూ ఇటూ తిరిగాడు అసిరిగాడు. 'మీ.. అయ్య రమ్మంటున్నాడ్రా..' అని ఎవరో అన్నా...— వెళ్ళేవాడేకాని రాత్రి కుండ పగలగొట్టినందుకు కొట్టేస్తాడని భయమేసి పెళ్ళి రుచులతో నాలిక వూరుతున్నా వెళ్ళలేక పోయాడు. "పెళ్ళోలు అన్నం... సక్కులు గట్రా ఇస్తారు... అయ్యాలు ఇంట్లో దాస్తారు... ఎలాగయినా ఆట్ని రాత్రికి పని పట్టాల...' అనుకున్నాడు అసిరిగాడు.

సూరీడిదంతా చూడలేక, అసిరగాడ్ని ఆకలితో వుంచకూడదనేమో మరి కొండల మాటుకి దిగిపోయాడు.

అసిరిగాడనుకున్నట్లుగానే పెళ్ళోళ్ళు మిగిలిపోయిన అన్నం, కూర, గూనచారు, సక్కులు ఇచ్చారు. వంటగదిలో ఆ రుచుల్ని బద్రపరుస్తున్న ఎరకడికి అసిరిగాడు గుర్తుకొచ్చాడు. అంతలోనే ఆలోచన వస్తే అమలు పరిచేసాడు.

అప్పటికే చీకటిపడింది.

ఎరకడిని ఎవరూ గమనించడం లేదు.

ఎరకడు వంటగదిలో పెళ్ళిభోజనం ఒక కంచంలో వడ్డించి, సక్కులు కూడా పెట్టాడు. అటూ ఇటూ చూసి దాంట్లో పురుగులమందు బాగా కలిపేసి చెయ్యి కడుక్కొని వచ్చి కంచం ముక్కుదగ్గర పెట్టగానే పెద్దగా వాసన కొడుతూండడంతో సంతృప్తి పడ్డాడు.

"... రానీ... వచ్చి.. వాసన సూసి బుర్ర బాదుకోని... తిండికి ఏటిలేక కడుపు మాటిపోయి... కళ్ళు తిరిగిపోయి.. కాళ్ళమీద పడిపోయి... అయ్యా" అని ఏడాల. ఈ దఫాతో మార్పు రావాల... 'సెప్పిన మాట ఇంటానని తిండెట్టమని' ఆడే దిగొస్తాడు. అప్పుడు బుద్దిసెప్పి మంచి తిండెట్టాల... బుద్ది తప్పకుండా ఈ దపతో వస్తాది...

అప్పటికే సమయం అర్ధరాత్రికి దగ్గర పడుతోంది.

మంచి అన్నం కంచంతో ఇంటిలోపల పెట్టివచ్చి, పెరటి దిబ్బ మీద గోతాము పరుచుకొని పడుకున్నాడు ఎరకడు. పెళ్ళివాళ్ళ మైకాసెట్టు లోంచి పాటలు వినిపిస్తుంటె ఎరకడికి వేగంగానే నిద్ర పట్టేసింది.

అసిరిగాడు వాడు అలవాటు పడ్డ టైముకు వస్తూ పెరట్లో తండ్రి పడుకొని వుండడంతో చూస్తూనే భయంతో వెనెక్కి అడుగేసాడు. ఆకలి వాడ్ని ముందుకు తోసింది. కాని ఎరకడి పక్కలో కర్ర వాడి కంటికి పాములా కనిపించింది. వాడి భయం – ఆకలి భూతం ముందు భస్మీపటల మయ్యింది. 'ఎలా అయినా ఆకలి తీర్చుకోవాలని... లోపలికి వెళ్తే... అయ్యకు దొరికిపోతే...' ఏమీ తోచక అలానే కొద్దిసేపు నిలబడి దిక్కులు చూసాడు.

అసిరిగాడి దృష్టిలో నన్ని, నన్ని పక్కనే నల్లరాతితో చేసిన నన్నిగొడ్డ పడింది. చుట్టూ చూసాడు. ఎవ్వరూ లేరు... నిశ్శబ్దం... నిర్మానుష్యం... చీకటి... చీటిని చీల్చుకుంటూ మైకులో పాట... కడుపులో ఆకలి ఆట... మెదడు దొలిచేస్తుండగా తట్టుకోలేక వెళ్ళి నన్నిగొడ్డ రెండు చేతులతో ఎత్తిపట్టుకున్నాడు. తరువాత చుట్టూ చూస్తూ నెమ్మదిగా అడుగులు వేస్తూ... ఆదమరచి నిద్రపోతున్న తండ్రి తలమీద పడేసాడు.

అంతే...

ఎరకడి కేక గాలిలా లేచి మైకులో వస్తున్న పాటలో కలిసిపోయింది.

అసిరిగాడు వెనక్కి చూడకుండా వంటగదిలోకి పెరటి తలుపు తోసుకుంటూ దూరాడు.

ఎదురుగా కంచంలో అన్నం... అమ్మలా రా రమ్మని పిలుస్తున్నట్లయింది.

ఆత్రంగా నోట్లో ముద్ద పెట్టుకొని ఆగిపోయాడు.

పాట ఆగిపోయింది.

రెండు క్షణాలు అనంతమైన నిశ్శబ్దం...

మళ్ళీ పాట... రికార్డు తిరగేసినట్టున్నారు.

అసిరిగాడిలో అనుమానం తలెత్తింది... దిబ్బమీదున్న తండ్రి కదలకుండా పడుకున్నట్లనిపించి... మళ్ళీ పరుగున వంటగదిలోకి వచ్చి 'ఆత్రంతో.. గాబరాతో... ఆకలితో... కంచంలోని అన్నమంతా నోరు పెద్దది చేస్తూ కడుపులో పడేసుకున్నాడు. మిగిలిన సక్కులు రెండు చూసి, ఆనందంతో వాటిని పట్టుకొని.. ముద్దుపెట్టుకొని జేబులో దోపుకున్నాడు... పక్కనే వున్న నీళ్ళు గొంతులో వంపేసుకున్నాడు...

కూర్చున్న చోటు నుంచి లేవాలనుకున్నాడే గాని ఎంత ప్రయత్నించినా అసిరిగాడు లేవలేక పోయాడు. కనురెప్పలు కూడా ఎత్తలేక పోయాడు. అలానే వెనక్కి పడిపోయాడు. కరెంటు పోయి పాటలు ఆగిపోయినట్టున్నాయి. నిశ్శబ్దం నింగి నుంచి నేలన జారిపడుతోంది. నిశ్శబ్దంలో శబ్దం చేయకూడదనేమో అసిరిగాడిలో శ్వాస శబ్దమూ లేదు!

పెరటి దిబ్బమీద ఓ శబ్దమూ లేదు!

ఆ దిబ్బ దిగువ పల్లంలో వున్న వానపాములు... నేలకేసి తలలు బాదుకొంటున్నాయి. వాన పడినపుడు ఆనందంగా ఎగిరే వానపాములు, నీరింకిపోవడంతో... తేమ మట్టిలో వున్నంత వరకూ తింటూనే బ్రతికాయి. ఆ మట్టి కూడా పూర్తిగా ఎండిపోయేసరికి... నమ్మిన నేల బీటలు వారి, ఇనుము మాదిరి గడ్డ కట్టుకుపోయి బెడ్డలు బయల్పు దేరేసరికి అవి తలలు బాదుకుంటూన్నాయి. అవలా తలలు బాదుకుంటూ చచ్చేయేకాని... ఒకదాన్నొకటి కొట్టుకు ంటూ మాత్రం కాదు. పోగుగా వున్న ఆ వానపాములు మనం చూస్తే ఒకదాని కొకటి వురిశిక్ష విధించుకున్నట్లు కనిపిస్తాయంతే! ●